వార్తా పత్రికలు
అధిక సంఖ్యలో పుస్తకముల
ముద్రణ కోసం
సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్
ప్రెస్ మల్టీకలర్ వెబ్
ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

వైజాగ్ మీడియా
ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్
మీడియాలో రిపోర్టింగ్- డిటిపి-
ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్-
సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్-
అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ
కొరకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 23 విశాఖపట్నం, 28 అక్టోబరు 2022 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

పాదయాత్ర రద్దుపై హైకోర్టులో విచారణ :

హాజరైన మంత్రి అమర్‌నాథ్

అమరావతి: అమరావతి రైతుల పాదయాత్ర రద్దు చేయాలంటూ దాఖలైన అనుబంధ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. పాదయాత్ర రద్దుతోపాటు దాఖలైన అన్ని పిటిషన్లపై శుక్రవారం వాదనలు వింటామని హైకోర్టు తెలిపింది. పాదయాత్రపై తమ ఆదేశాలను పాటించాల్సిందేనని మరోసారి స్పష్టం చేసింది. పాదయాత్రలో అనుమతించిన 600 మంది రైతులు మాత్రమే పాల్గొనాలని హైకోర్టు పేర్కొంది. పాదయాత్రపై విచారణ సందర్భంగా మంత్రి గుడివాడ అమర్నాథ్ కోర్టుకు హాజరయ్యారు.

ఆయన మాట్లాడుతూ రైతులు దాఖలు చేసిన అనుబంధ పిటిషన్‌పై న్యాయస్థానం ఇచ్చిన ఆర్డర్ అనుసరించాల్సి ఉందన్నారు. రైతులు దాఖలు చేసిన పిటిషన్‌లో 17 మంది ప్రజా ప్రతినిధులు, అధికారులు పార్టీలుగా చేర్చారని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలను తెలపడానికి సీనియర్ కౌన్సిలో కోర్టుకు వచ్చినట్లు మంత్రి తెలిపారు. తమ ప్రాంత ప్రజలు అభివృద్ధి వికేంద్రీకరణ కోరుకుంటున్నారన్న అమర్నాథ్.. వారి మనోభావాలను కోర్టుముందు ఉంచటానికే వచ్చినట్లు స్పష్టం చేశారు.

ప్రజా ప్రతినిధుల ఆకాంక్షలు మేం చెప్పకుండా ఎలా ఉంటాం. శుక్రవారం మధ్యాహ్నం వాదనలు వింటామని కోర్టు చెప్పింది. అవసరమైతే ఈ పిటిషన్‌లో ఇంప్లీడ్ అవుతాం. కోర్టు ఆదేశాల తరువాత పోలీసులు పాదయాత్రను పరిశీలిస్తే 25 మంది దగ్గర కూడా ఐడీ కార్డులు

(మిగతా 2లో)

మొదటి ర్యాంకే లక్ష్యంగా అందరం కలసి పనిచేద్దాం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ నగరానికి స్వచ్ఛ సర్వేక్షణ్ లో మొదటి ర్యాంకు సాధనకు అందరం కలసి పనిచేద్దామని ఉమ్మడి జిల్లాల కో-ఆర్డినేటర్ వై. వి. సుబ్బారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన వి.ఎం.ఆర్.డి.ఎ చిల్డ్రెన్ థియేటర్ లో జి.వి.ఎం.సి ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికుల బహుమతుల ప్రదానోత్సవంలో నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, పార్లమెంట్ సభ్యులు ఎం.వి.వి సత్యనారాయణ, సత్యవతి, శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, తిప్పల నాగిరెడ్డి, ఎం.ఎల్.సి రవీంద్ర బాబు, జిల్లా కలక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున, జి.వి.ఎం.సి కమిషనర్ పి. రాజాబాబు తదితరులుతో పాల్గొని ముందుగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల కో-ఆర్డినేటర్ మాట్లాడుతూ నగరం పరిశుభ్రత నగరంగా ఉండటానికి కారకులు మన పారిశుధ్య కార్మికులేనని, నగర కీర్తి నగర పరిశుభ్రతపై ఆధారపడి ఉంటుందని, మన నగరాన్ని మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అలాగే 9వ ర్యాంకులో ఉన్న విశాఖ నగరాన్ని 2022 వ సంవత్సరం లో 4వ స్థానం, 3 స్టార్ రేటింగు నుండి 5 స్టార్ రేటింగు కు తీసుకొని రావడం వెనుక మన పారిశుధ్య కార్మికుల కృషితో పాటు జి.వి.ఎం.సి యం త్రాంగం, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు, ఎన్జిఓస్ తో పాటు స్వచ్ఛ భారత్ అంబాసిడర్లు, నగర ప్రజల కృషి ఎంతైనా ఉందన్నారు. అంతే కాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి నగరంలో పారిశుధ్యాన్ని మెరుగు పరిచేందుకు అనేక చర్యలు చేపడుతున్నారని, క్లాప్ వాహనాల ద్వారా ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ పక్కాగా అమలు చేయడం, వాణిజ్యపరంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. సేకరించిన చెత్తను శాస్త్రీయ పద్ధతిలో వేరు చేసి జిందాల్ సంస్థ ద్వారా విద్యుత్, ఎరువులు మొదలైనవి ఉత్పత్తి చేస్తున్నామని, "పార్టీ ఫర్ ది ఓషన్" సంస్థతో ఒప్పంద కార్యక్రమంలో భాగంగా నగరం ప్లాస్టిక్ వ్యర్థాలు తో వస్తువుల తయారి నగరంలో నెలకొల్పేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి సమక్షంలో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని, దీని ద్వారా 20 వేల మందికి ఉపాధి లభిస్తుందని తెలిపారు.

అనంతరం నగర మేయర్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు తల్లిదండ్రులు లాంటి వారని, అమ్మ మనకు ఎన్ని సేవలు చేస్తుందో అదే విధంగా మన నగరాన్ని వారు పరిశుభ్రంగా ఉంచుతున్నారని, డిల్లీ వెళ్లి అవార్డులు అందుకుంటున్నామంటే అందుకు కారకులు పారిశుధ్య కార్మికులేనని తెలిపారు. మేము అందుకున్న అవార్డు వారి సొంతమే అని కొనియాడారు. వారందరినీ ఒక తాటిపై నడిపించిన జివిఎంసి కమిషనర్, జివిఎంసి యంత్రాంగం కృషి అభినందనీయమన్నారు. ఇటీవల 22 వేల మంది వాలంటీర్లతో 28 కి.మీ. పొడువునా బీచ్ క్లీనింగ్ను చేపట్టి "లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్" అవార్డును సొంతం చేసుకొని, దేశంలో చెత్త రహిత నగరంగా విశాఖ ఖ్యాతిని

(మిగతా 2లో)

కేజీహెచ్ లో చిన్న పిల్లలు వార్డ్,

సి.ఎస్.ఆర్ బ్లాక్‌లలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి కేజీహెచ్‌లో వరుసగా రెండవ రోజు కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గురువారం సాయంత్రం జిల్లా కలక్టరు కేజీహెచ్ లో చిన్న పిల్లల వార్డ్ కు చేరుకుని పిల్లలకు వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. పిల్లల తల్లులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి వైద్యసేవల తీరుపై వారి స్పందనను అడిగి తెలుసుకున్నారు. ఒకే బెడ్ పై ఇద్దరు పిల్లలను ఉంచడం గమనించిన కలెక్టర్ వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే అదనపు బెడ్స్ , రూముల కొరకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. ఇటువంటివి మరల పునరావృతం కారాదని అన్నారు. ప్రతి చిన్నారికి ప్రత్యేక బెడ్ కేటాయించాలని సూచించారు. చిన్నారులందరికీ మంచి వైద్యం అందించాలని వైద్యులకు తెలియజేశారు.

అనంతరం కలెక్టర్ సి.ఎస్.ఆర్ బ్లాక్ కు చేరుకున్నారు. హాజరు పట్టికను తెప్పించుకుని పరిశీలించారు. కొంతమంది సిబ్బంది విధులలో లేనందున కలెక్టర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. అందుబాటులో లేని వైద్యులను తక్షణమే పిలిపించి, గైర్హాజరు కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. హెచ్. ఓ. డీ లు, యూనిట్ ఇంఛార్జి లు, మెడికల్, నాన్ మెడికల్ సిబ్బంది తప్పక బయో మెట్రిక్ హాజరు నమోదు చేయాలని అన్నారు. అదనంగా ఏమైనా వైద్య పరికరాలు అవసరమైతే

(మిగతా 2లో)

గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రణాళికలు

విజయవాడ, (పీఐబీ): కేంద్ర ప్రభుత్వం చొరవతో దేశ వ్యాప్తంగా ఉన్న మారుమూల గ్రామాలు, అభివృద్ధికి కేంద్రబిందువులుగా మారుతున్నాయని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలాసీతారామన్ తెలిపారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సాన్సద్ ఆదర్శ గ్రామ యోజన పథకం అనేక గ్రామాల రూపురేఖలు మార్చిందని, ఇందులో భాగంగానే తాను దత్తత తీసుకున్న పెదమైన వాని లంక (పి.ఎం.లంక) గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ పర్యటనలో ఉన్న ఆమె, స్వీయదత్తత గ్రామమైన నర్సాపురం మండలంలోని పి.ఎం.లంక, మరియు వీరవాసరం మండలంలోని మత్స్యపురి గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.

తొలుత వీరవాసరం మండలం మత్స్యపురి గ్రామంలో ఎంపి లాడ్స్ రు.1.25 కోట్లు వ్యయంతో నిర్మించిన రాపిడ్ శాండ్ ఫిల్టర్ కేంద్రాన్ని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. అనంతరం నీటి శుద్ధి కేంద్రం పనితీరును పరిశీలించారు. ఆ తర్వాత ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించిన ఆనంతరం అదే ప్రాంగణంలో వున్న మంచినీటి చెరువును సందర్శించి, కొబ్బరి మొక్కని నాటారు. ఈ నీటి శుద్ధి కేంద్రం ద్వారా వీరవాసరం మండలం మత్స్యపురి,

(మిగతా 2లో)

శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసిన శంకర్ ఫౌండేషన్ సీఈఓ మణిమోల



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ శారదా పీఠం శ్రీ స్వరూపానందేంద్ర సరస్వ తి మహా స్వా మి జన్మ దినం సందర్భంగా, శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పి టల్ అండ్ ఇన్స్టిట్యూ ట్ మేనేజింగ్ ట్రస్టీ & గ్రూప్ సీఈఓ కే.బి.న్. మణిమోల ఈరోజు స్వా మీజిని కలుసుకుని శ్రీ స్వాత్మా నందేంద్ర సరస్వతీ స్వా మి సమక్షంలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఆసుపత్రి ద్వారా ప్రజలకు చేస్తున్న సేవా కార్య క్రమాలను,వారం రోజుల పాటు జరుగుతున్న

స్వామీజి జన్మదిన వేడుకలను మణిమోల ఆయనకు వివరించారు. ఆయన జన్మ దినాన్ని పురస్కరించుకుని శుక్రవారం అనకాపల్లి జిల్లా కోటపాడులో శంకర్ ఫౌండేషన్ మెగా కంటి వైద్య శిబిరం

(మిగతా 2లో)

రోజుకు 19 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి

నెల్లూరు, (విశాఖ సమాచారమ్): ఏపీ జెన్ కో మూడో యూనిట్ 800 మెగావాట్లు ద్వారా ప్రతి రోజు 19 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని సీఎం జగన్ ప్రకటించారు. నెల్లూరు జిల్లాలోని ముత్తుకూరు మండలం నేలటూరులోని ఏపీ జెన్ కో ప్రాంగణంలో మూడో యూనిట్ ను సీఎం జగన్ ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఈ ప్లాంట్ తో అతి తక్కువ ఖర్చు, తక్కువ బొగ్గు వినియోగంతో విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చునన్నట్లు తెలిపారు. నిత్యం 19 మిలియన్ యూనిట్ల ఏపీ విదుత్ గ్రిడ్ కు అనుసంధానం అవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నేలటూరులో ఏర్పాటు చేసిన బహిరంగసభలో సీఎం జగన్ మాట్లాడుతూ రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గణనీయంగా పెరిగిందన్నారు. విద్యుత్ ఉత్పత్తి అంశంలో నేడు మరో ముందడుగు పడిందని, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన జెన్‌కో మూడో యూనిట్ 800 మెగావాట్ల ప్లాంటు జెన్ కో ఉత్పాదకతలో కీలకంగా నిలవనున్నట్లు పేర్కొన్నారు. అప్పట్లో ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 2008 లో జెన్ కో విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌కు శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. ఈ థర్మల్ పవర్ స్టేషన్‌కు మన రాష్ట్ర తొలిదళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య పేరు పెట్టుకున్నామని పేర్కొన్నారు. దేశంలోనే తొలిసారిగా

(మిగతా 2లో)

ప్రభుత్వ లక్ష్యాలకు తూట్లు

ఆగనంపూడి ప్రభుత్వ హాస్పిటల్‌కి విశాఖ జిల్లా కలెక్టర్ స్పందించాలి

గాజువాక, (విశాఖ సమాచారమ్): అందరికీ వైద్యం అందుబాటులో ఉండాలనేదే జగన్ ప్రభుత్వ లక్ష్యం. అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి రాజీవ్ ఆరోగ్యశ్రీ పేరిట ప్రవేశపెట్టిన పథకం పేదలను కూడా కార్పొరేట్ వైద్యానికి దగ్గర చేసింది. అదే బాటలో పాలన చేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రస్తుతం విద్యా వైద్య రంగాలపై ప్రధానంగా దృష్టి సారించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కూడా 24 గంటలు వైద్యం అందించేందుకు ఇద్దరేసి వైద్యులను నియమించిన ప్రభుత్వం ఏరియా ఆసుపత్రిలో అంతకంటే మెరుగైన వైద్యానికి తెర తీశారు. దీనికి అనుగుణంగానే జిల్లా కలెక్టర్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు చేపడుతున్నారు. కానీ విశాఖ జిల్లా అగనంపూడిలో మాత్రం పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉన్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కూడా 24 గంటలు వైద్యం అందిస్తుందే అగనంపూడి ఏరియా ఆసుపత్రిలో ఆ వైద్య సేవలు గగనమైపోతున్నాయి. ఎంతోమంది వైద్యులు.. సిబ్బంది ప్రత్యేక నిపుణులు.. వైద్యేతర సిబ్బంది సేవలందిస్తున్నాకూడా సామాన్య రోగికి సకాలంలో వైద్యం అందడం లేదనే ఆరోపణలు ఉన్నాయి విచిత్రం ఏమిటంటే ఇటువంటి ఆరోపణలు ఎన్ని వచ్చినా జిల్లా కలెక్టర్ గాని ..జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని గాని చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. అగనంపూడి ఏరియా ఆసుపత్రిలోని పనిచేస్తున్న వైద్యులు సకాలంలో వైద్యం అందించకపోవడంతో పాటు, వచ్చిన ప్రధాన కేసులను కేజీహెచ్ కు తరలిస్తున్నారనేది అందరికీ తెలిసిన విషయమే. అయినా సరే వారి తీరులు మారకపోయినా వారి తీరును మార్చే విధంగా ఉన్నతాధికారులు

(మిగతా 2లో)

బాలికలు, మహిళలపై జరిగే నేరాల ఫిర్యాదులపై తక్షణమే స్పందించండి : ఎస్పీ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో నెల వారీ నేరా సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ గౌతమి శాలి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తీవ్రమైన, సాధారణ పెండింగ్ కేసుల దర్యాప్తును సమీక్షించి, త్వరితగతిన దర్యాప్తు చేసి పెండింగ్ కేసులు తగ్గించాలని అధికారులకు సూచనలు ఇచ్చారు.

అనకాపల్లి జిల్లా నందు హౌటల్స్, లాడ్జీస్ వివిధ రకాల పనుల నిమిత్తం ఇతర రాష్ట్రా, జిల్లా తదితర ప్రాంతాల నుంచి వచ్చే వ్యక్తులు యొక్క వివరాలను విజిటర్స్ మోనిటరింగ్ సిస్టం యాప్ లో నమోదు చేయటం ద్వారా అసాంఘిక వ్యక్తుల కదలికలను గమనించేందుకు, నేరాలను అరికట్టేందుకు , వారిపై నిఘా పెట్టేందుకు విజిటర్స్ మోనిటరింగ్ సిస్టంను ఎస్పీ గౌతమి శా లి ప్రారంభించారు. జిల్లా ఎస్పీ బాల బాలికలు, మహిళలకు సంబంధించిన కేసులలో పోలీస్ స్టేషన్ పరిధి సంబంధం లేకుండా, జీరో ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి తక్షణమే సంబంధిత పోలీస్ స్టేషన్ కు ఫోన్ ద్వారా తెలియజేసి, 24 గంటలలో ఆ పోలీస్ స్టేషన్ కు కేసును ట్రాన్స్ఫర్ చేసి, సంబంధిత పోలీసు అధికారి బాధితులకు న్యాయం జరిగే విధంగా అప్రమత్తం చేయాలన్నారు.సీజ్ చేసిన బాణసంచాను, కోర్టు అనుమతితో పోలీస్ స్టేషన్లో ఉంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున త్వరితగతిన బాణసంచా ను ధ్వంసం చేయాలన్నారు.

గంజాయి, ఇసుక, జూదం, గ్రావెల్ మరియు పి.డి.ఎస్ రైస్ తదితర కేసులు నమోదు సమయంలో సంబంధిత శాఖల సమన్వయంతో ఎన్ఫోర్స్మెంట్ విస్తృతంగా చేయాలన్నారు.

పోలీస్ స్టేషన్ పరిధిలో గల అన్ని దత్తత గ్రామాల కానిస్టేబుళ్ళు తరచూ గ్రామాల్లో సందర్శించి ఏ విధమైన తగాదాలు జరుగుతున్నాయో ముందస్తుగా సమాచారం సేకరించాలన్నారు. కాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, పాత వివాదాలు శాశ్వతంగా పరిష్కారం అయ్యేవిధంగా క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలన్నారు.

ప్రతివారం మహిళా సంరక్షణ కార్యదర్శులతో విడిగా సంబంధిత పోలీసు అధికారులు

(మిగతా 2లో)

తండ్రి ప్రేమ కోసం కూతురు పడే తపనే - 'అమ్మాయిగారు' జీ తెలుగులో అక్టోబర్ 31 న ప్రారంభం

హైదరాబాద్, (విశాఖ సమాచారమ్): అద్భుతమైన కథ-కథనాలు, ప్రేక్షకుల్ని కట్టిపడేసే మలుపులతో గత కొన్నేళ్లుగా ప్రేక్షక లోకాన్ని ఎంటర్‌టైన్ చేస్తూంది మన జీ తెలుగు. ఎప్పటిలాగే ఇప్పుడు కూడా ఒక విభిన్న కథాంశంతో 'అమ్మాయిగారు' అనే సరికొత్త ధారావాహికతో మన ముందుకు రాబోతుంది. అక్టోబర్ 31 న ప్రారంభం కానున్న ఈ సీరియల్ సోమవారం నుంచి శనివారం వరకు రాత్రి 9.30లకు ప్రసారం కానుంది.

'అమ్మాయిగారు' - తండ్రి ప్రేమ కోసం తపన పడే కూతురు, కూతురిని దూరంగా పెట్టే తండ్రి, ఈ ఇద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు ప్రతి ఒక్కరికి నచ్చుతాయి. నేటి తరం తండ్రీకూతురు అనగానే అందరికి గుర్తుకువచ్చేది సూపర్‌స్టార్ మహేష్, సితారా. అందుకే ఇప్పుడు ఈ అమ్మాయిగారు సీరియల్‌ని సూపర్‌స్టార్ మహేష్, ఆయన గారాలపట్టి సితారా లాంచ్ చేశారు. లాంచ్ ప్రొమోలో మహేష్ చెప్పిన డైలాగ్ "ప్రేమలేని ఐశ్వర్యం ఐశ్వర్యమే కాదు" అమ్మాయిగారు సీరియల్‌పై అంచనాలు పెంచేసింది. ఈ సీరియల్ ఎప్పుడెప్పుడు ప్రసారం అవుతుందా అని అడియన్స్ వెయిట్ చేస్తున్నారు.

ఇక అమ్మాయిగారు కథ విషయానికి వస్తే రూప, ప్రతాప్ సూర్యదేవ్ మరియు రాజు అనే మూడు పాత్రల చుట్టూ తిరుగుతుంది. విద్యాశాఖ మంత్రి అయిన ప్రతాప్ సూర్యదేవ్ కూతురే రూప. పుట్టింది, పెరిగింది డబ్బున్న కుటుంబంలో అయినా తండ్రి ఆలవాపాలనకు, ప్రేమానురాగాలకు దూరం అవుతుంది రూప. అయితే గతంలో జరిగిన ఒక సంఘటనతో తన భార్యపై ఉన్న కోపాన్ని రూపపై చూపిస్తుంటాడు ప్రతాప్ సూర్యదేవ్. కానీ రూప మాత్రం ఎప్పటిలానా తండ్రి తన మమకారాన్ని అర్థం చేసుకుంటాడని ఎదురుచూస్తుంటుంది. మరోవైపు ప్రతాప్ సూర్యదేవ్ కి కుడిభుజంగా ఉంటాడు రాజు. సూర్యదేవ్ వ్యవహారాలు మొత్తం దగ్గరుండి చూసుకునేది రాజునే. అలాంటి రాజు, రూప మధ్య ఆసక్తికరమైన సంబంధం ఏర్పడుతుంది.

దక్షిణ మధ్య రైల్వే

సత్వర మరియు నాణ్యమైన సేవలందించడం మరియు మెరుగుపరచడం కొరకు మీ మాట్లాడండి.

www.scdailyrailwayusers.co.in లేదా మీకు దగ్గర ఉన్న డివిజన్ రైల్వే యూజర్స్ కమిటీ సభ్యులను సంప్రదించండి.

PUB/0937

టెండరు నోటీసు నెం.: 11/(డబ్ల్యూడబ్ల్యూఎస్/(ఆర్)మెషిన్/2022/ తేది: 27-10-2022

భారత రాష్ట్రపతి తరపున డివిజనల్ చీఫ్ మెకానికల్ ఇంజనీర్/(ఆర్)మెషిన్, రైల్వేల మధ్య రైల్వే, వోల్ట్ వర్క్‌షాప్, గుంటూరు-521241 వారు ఈ-టెండరు ఆహ్వానిస్తున్నారు.

టెండరు నెం. : జెఆర్/ఎం/187/ ఫ్లైఓవర్/11/2022

వివరము : గుంటూరులో గల వోల్ట్ వర్క్‌షాప్ వద్ద రోప్స్ అన్ వర్క్‌షాపారం అల్లిన గల వోర్లకు మరియు వాటి ఉపకరణములను విడదీయుట- 1. సి మరియు బ్రిడిజ్ కేలింగ్ వేగ్లు- 3000 వేగ్లు ఫ్లైఓవర్ చేయుట. 2. 500 ఫ్లాట్ స్ట్రోక్‌లు ఫ్లైఓవర్ చేయుట. 3. బాటీ ఫ్లాట్ ఎలిమెంట్ 400 ఫ్లైఓవర్ చేయుట. 4. ఎంటీ బాటీ ఎలిమెంట్ 100 నెంబర్లు ఫ్లైఓవర్ చేయుట.

సెంబ్లీ : సెమీఆటో ప్రాసెస్

పూర్తి చేయు కాలము : 24 నెలలు

టెండరు విలువ : రూ. 1,28,02,515.00 (వన్ కోటి ఇరవై ఎనిమిది లక్షల రెండువేల ఐదువందల పదిహేను రూపాయలు మాత్రమే)

జమ చేయవలసిన ధరావతు : రూ. 2,14,100 (రెండులక్షల పద్నాలుగు వేల వంద రూపాయలు మాత్రమే)

టెండరు డాక్యుమెంట్ వెల : ఉచితం

ఆఫర్ కాలపరిమితి : తెరచు తేదీ నుండి 60 రోజులు

టెండరు తెరచిన : జనరేషనుకు- 2022 ప్రణాళిక వర్క్స్ టెండరు

టెండరింగ్ విధానము : జెఎన్ టెండర్- సింగిల్ స్టాజిల్ సిస్టం

జడ్ తరచుగ పనిని : జత్రలుగుము

జడ్ మొగించు తేదీ మరియు సమయం: 21-11-2022 గం. 15:00లకు

జడ్ తెరు తేదీ మరియు సమయం: 21-11-2022 గం. 15:15లకు

టెండరు డాక్యుమెంట్ మరియు సవరణల కొరకు మా వెబ్‌సైట్ "https://www.ireps.gov.in" లేదా www.scr.indianrailways.gov.in ను సందర్శించండి.

డివిజనల్ చీఫ్ మెకానికల్ ఇంజనీర్, వాల్ట్ వర్క్‌షాప్, గుంటూరు.

A1255

టెండరు ఫారములు/వివరాలు/ బిలింధనలు, మరియు టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైట్‌లో కొరకు వెబ్‌సైట్ "http://www.ireps.gov.in" లేదా www.scr.indianrailways.gov.in ను సందర్శించండి.

వేసవి రద్దీకి ప్రత్యేక రైళ్లు

విశాఖపట్నం, (రైల్వే పీఆర్వో): వేసవి రద్దీని తట్టుకునేందుకు వీలుగా 28-10-2022 తేదీన నాందేడ్ నుండి విశాఖపట్నంకు 07082 నెంబరుతో మధ్యాహ్నం 13.15 గంటలకు బయల్దేరేలా ప్రత్యేక రైలును తిరుగు ప్రయాణంలో 29వ తేదీన విశాఖపట్నంలో 07083 నెంబరుతో బయల్దేరి సాయంత్రం 17.35కు చేరుకొని అక్కడి నుండి ఉదయం 06.30 ని.లకు సికింద్రాబాద్‌కు, మధ్యాహ్నం 15.10లకు నాందేడ్‌కు చేరుకునేలా ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేశారు.

అలాగే పూరీ, కాచీగూడ మధ్య ప్రత్యేక రైళ్లు 07565 కాచీగూడలో 28-10-2022 రాత్రి 20.45లకు బయల్దేరి మర్నాడు ఉదయం 09.05లకు దువ్వాడ మీదుగా (విశాఖపట్నం రాదు) సాయంత్రం 17.30లకు పూరీ చేరుకుంది. ఇదే రైలు తిరుగు ప్రయాణంలో 07566 నెంబరుతో 29-10-2022 రాత్రి 22.45లకు బయల్దేరి దువ్వాడకు 07.35లకు చేరుకొని రాత్రి 20.45లకు కాచిగూడ చేరుకుంటుంది సీనియర్ డివిజన్ కమర్షియల్ మేనేజర్ ఎ.కె.త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు.

డిఆర్ఎం ఆకస్మిక తనిఖీలు

27వ తేదీ రాత్రి వాల్తేరు డిఆర్ఎం అనూప్ శతపతి మెకానికల్ మరియు సేఫ్టీ అధికారులతో కలిసి విశాఖపట్నం రైల్వే స్టేషన్ మరియు పరిసరాలలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఎల్‌సీ గేట్ల వద్ద క్యాబిన్ వద్ద కార్మికులతో సంప్రదించి భద్రతా వ్యవహార విషయాలపై చర్చించారు. ప్రతీచోట వారు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం విశాఖపట్నం స్టేషన్‌లో బుకింగ్ కార్యాలయాలు, రిటైరింగ్ రూమ్‌లు, డార్మిటరీలు సందర్శించి పరిశుభ్రతా, దుప్పట్ల నాణ్యత వగైరాలను పరిశీలించి సిబ్బందితో చర్చలు జరిపారు.

సికింద్రాబాద్, (రైల్వే పీఆర్వో): అరుణ్ కుమార్ జైన్, జనరల్ మేనేజర్ (ఇన్‌చార్జ్), దక్షిణ మధ్య రైల్వే, ఈరోజు అనగా తేదీ 27 అక్టోబర్, 2022, సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో, వివిధ జోన్లు ప్రిన్సిపాల్ హెడ్స్ అఫ్ ది డిపార్ట్మెంట్స్ కలిసి జోన్ పరిధిలోని రైలు కార్యకలాపాల భద్రత మరియు వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై వివరణాత్మక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్, గుంటూరు, నాందేడ్ తో సహా మొత్తం ఆరు డివిజన్‌లకు చెందిన డివిజనల్ రైల్వే మేనేజర్‌లు (డీఆర్ఎంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

అరుణ్ కుమార్ జైన్ గారు వివిధ జోన్లలోని రైలు కార్యకలాపాల భద్రతను సమీక్షించారు. శీతాకాలం ప్రారంభం కానున్న దృష్ట్యా భద్రతా జాగ్రత్తలు ఖచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. గుర్తించబడిన సెక్షన్‌లలో ట్రాక్‌లు మరియు ఔటర్ సిగ్నల్స్ మొదలైన వాటి వద్ద పెట్రోలింగ్‌ను పటిష్టం చేయాలని ఆయన పేర్కొన్నారు . శీతాకాలంలో మెరుగైన భద్రత కోసం వాతావరణ పరిస్థితులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆయన సూచించారు. పని ప్రదేశాల్లో (వర్క్ సైట్) భద్రతా నిబంధనలను తప్పకుండా పాటించేలా క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు . లోకో పైలట్లు మరియు అసిస్టెంట్ లోకో పైలట్‌లతో సహా భద్రతా సిబ్బందికి క్రమం తప్పకుండా ఇస్తున్న శిక్షణ మరియు కౌన్సెలింగ్ సెషన్‌ల స్థితిని ఆయన సమీక్షించారు.

అంతేకాకుండా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2022-2023 లో ట్రాక్ పునరుద్ధరణ, ట్రాక్ నిర్వహణ పనులు మరియు సెక్షనల లో సాధ్యమైన చోట వేగ పరిమితులను తగ్గించడం మరియు పెంచడం వంటి సామర్థ్యం పెంపుదల వంటి పనులతో సహా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని కూడా జనరల్ మేనేజర్ గారు సమీక్షించారు. . జోన్ వ్యాప్తంగా మౌలిక వసతులు, విద్యుద్దీకరణ పనులను మరింత వేగవంతం చేసి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

అరుణ్ కుమార్ జైన్ లోడింగ్ పనితీరును కూడా సమీక్షించారు. సరకు రవాణా రైళ్ల నగటు వేగాన్ని పెంచే అంశాలపై ఆయన సమగ్ర సమీక్ష నిర్వహించారు .జోన్‌వ్యాప్తంగా లోడింగును మరింత మెరుగుపరిచేందుకు ఇదే తరహాలో ప్రయత్నాలను కొనసాగించాలని అధికారులకు సూచించారు.

శీతాకాల ప్రయాణాలపై జీఎం సమీక్ష

జర్నలిస్ట్ రాముకు చింతపల్లి ప్రెస్ క్లబ్ ఘన నివాళి

చింతపల్లి, (విశాఖ సమావారమ్): సీనియర్ జర్నలిస్ట్, సుదీర్ఘకాలంగా వార్త దినపత్రిక నర్సీపట్నం పాత్రికేయునిగా ఉంటూ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షునిగా పాత్రికేయుల సమస్యలపై నిర్భయముగా కృషి చేస్తున్న పాత్రికేయ దిగ్గజం పసుపులేటి రాము హఠాన్మరణం రాష్ట్రవ్యాప్తంగా పాత్రికేయ లోకానికి తీరని లోటని ఎలక్ట్రానిక్ మీడియా ఏపీయూడబ్ల్యూజే అసోసియేషన్ ఉమ్మడి విశాఖ జిల్లా కార్యదర్శి నబ్బిత వనరాజు అన్నారు. గురువారం చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో తోటి పాత్రికేయులతో కలిసి నర్సీపట్నం పసుపులేటి రాము చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్ కండక్టర్ గా ప్రస్థానం ప్రారంభించిన పసుపులేటి రాము సహచర కండక్టర్ గా ఉన్న పసుపులేటి బాలరాజు లు ఏకకాలంలో ఉద్యోగానికి రాజీనామా చేసి బాలరాజు నాడు చింతపల్లి శాసనసభ్యునిగా పోటి చేసిన సమయంలో బాలరాజు ముఖ్య అనుచరినిగా ముద్రపడిన రాము తదనంతరం ఈనాడు పత్రిక ద్వారా పాత్రికేయునిగా చేరి అనతి కాలంలోనే నూతనంగా వచ్చిన వార్తా పత్రికలో చేరిన ఆయన ఆ రంగంలో విశేష సేవలు అందించడంతోపాటు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ లో పాత్రికేయుల పక్షాన నిలిచి పోరాడుతూ రాష్ట్రస్థాయి లో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఎదిగారన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే గొప్ప మనసున్న పసుపులేటి రాము పాత్రికేయుల సంక్షేమం కొరకు అహర్నిశలు క్రమించారన్నారు. ఎవరు ఊహించని విధంగా బుధవారం నర్సీపట్నం లోని ఆయన స్వగృహంలో గుండెపోటుతో మరణించడం విచారకరం అన్నారు. ఆయన లేని లోటు పాత్రికేయ రంగానికి గాకా ముఖ్యంగా ఏపీయూడబ్ల్యూజే అసోసియేషన్ కు కూడా తీరని లోటని, ఆయన మరణం పాత్రికేయ లోకాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు.

భీమిలి అయ్యప్ప ఆలయంలో అన్నదానం

భీమునిపట్నం, (విశాఖ సమావారమ్): శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి సేవాపీఠంలో అన్నదాన కార్యక్రమంలో భాగముగా ఉదయం శ్రీశ్రీశ్రీ అయ్యప్పస్వామి సేవాపీఠంలో ధర్మకర్త గారు తాతినాయుడు పురోహితులు వెంకటరమణ శర్మ అధ్వర్యములో లక్ష్మీగణపతి హోమము మరియు శ్రీ అయ్యప్ప స్వామివారికి పంచామృతాభిషేకములు కార్యక్రమములు మరియు పాలు పొంగించి అన్నదానం కార్యక్రమమును ప్రారంభించడమైనది. మొదటిరోజు అన్నదానము లో భాగముగా అన్నదాతగా శ్రీ పాపాప్పు కాశిరావు ఆర్థిక సహాయము తో నిర్వహించడమైనది. అన్నదాన కార్యక్రమమును శ్రీ దుర్గామహిషేశము ఉత్తరాధిపతులు శ్రీ శ్రవణ చైతన్యనంద దాచిన్నస్వామి చేతులు మీదగ అన్నదానము కార్యక్రమంను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచారసభ ఉపాధ్యక్షులు పైల అధిమోహన్ రెడ్డి గురుస్వామి భీమునిపట్నం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జ్ ముత్తుకూరేట్టి మహేశ్, భీమునిపట్నం జడ్పీటీసీ సభ్యులు గారు వెంకటప్పుడు, విశాఖపట్నం జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ బంటుబల్లి మణిశంకర్ నాయుడు, భీమునిపట్నం మండలప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు బోని బంగారునాయుడు, భీమునిపట్నం మాజీ జడ్పీటీసీ సభ్యులు సరగడ అప్పారావు, జీవీఎంసీ మూడవ వార్డ్ కార్పొరేటర్ గంటా సూరకాజు సింగనబంధ సర్పంచ్ గారు వెంకటవారాయణ, గుడ్లాల ఎల్లయ్య, పద్మశాలి డైరెక్టర్ తమ్మిన రాము, సీతమ రుగుస్వాములు గారు శ్రీను, కరుభక్త అప్పలనారాయణ, కంటుభక్త వెంకన్న కనకల అప్పలరాజు, కరుభక్త రమణ మరియు అయ్యప్ప స్వామి భక్తులు అన్నదాతలు పాల్గొన్నారు

(మొదటి పేజీ తరువాయిలు)

పాదయాత్రి రద్దుపై హైకోర్టులో విచారణ

లేవు. కోర్టు ఇచ్చిన ఆదేశాలకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. విశాఖతో పాటు అమరావతి కూడా బాగుండాలని మేం కోరుకుంటున్నాం. కాని అమరావతి రైతులు మాత్రం మేమే బాగుపడాలని అంటున్నారు. రెచ్చగొట్టేలా ఏ పని చేయవద్దని మేం అంటున్నాం.' అని వ్యాఖ్యానించారు.

మొదటి ర్యాంకే లక్ష్యంగా అందరం కలసి పనిచేద్దాం

పెంచుకొన్నామని తెలిపారు. తదుపరి జిల్లా కలక్టర్ మాట్లాడుతూ పారిశుధ్య నగరంగా విశాఖపట్నం ను ప్రథమ స్థానంలో నిలుపుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు.

జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ విశాఖపట్నం కు 4వ ర్యాంకు రావడం గర్వకారణమని, మరింత మెరుగైన ర్యాంకు సాధనకు కృషిచేస్తామని, ఈ ఘనత సాధించడానికి విశాఖ నగర ప్రజలతో పాటు ప్రజా ప్రతినిధులు, వివిధ సంస్థలు, ఎన్జిఓస్, అంబాసిడర్ల కృషి వుందని తెలిపారు. తదుపరి పారిశుధ్య కార్మికులు బహుమతులు అందించారు.

అనంతరం వేదికను అలంకరించిన ప్రజా ప్రతినిధులు వారి వారి సందేశాలు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో డిప్యుటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కె. సతీష్, తూర్పు, పశ్చిమ నియోజక సమన్వయ కర్తలు అక్రమాని విజయ నిర్మల, కె కె రాజు, వైఎస్ఆర్ సిపి ఫ్లోర్ లీడర్ బాబాల శ్రీనివాస రావు, పలువురు కార్పొరేటర్లు, జివిఎంసి ఉన్నతాధికారులు, సిబ్బంది, కార్యదర్శులు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కేజీహెచ్ లో చిన్న పిల్లలు వార్డ్, సి.ఎస్.ఆర్ బ్లాక్‌లలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ప్రతిపాదనలు పంపాలని వైద్యులకు తెలియజేశారు. వైద్యులు, సిబ్బంది సమయ వేళలు పాటించి చిత్తశుద్ధితో, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ తనిఖీ సమయంలో కలెక్టర్ తో పాటు పిల్లల వార్డ్ ప్రధాన వైద్యాధికారి, కేజీహెచ్ ఆర్ఎంవో , ఇతర వైద్యాధికారులు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రణాళికలు

గొడివారి ఆదిఆంధ్ర పేట గ్రామాలలోని 1,110 కుటుంబాలకు శుద్ధిచేసిన త్రాగునీటి సరఫరా కానున్నది. ఈ నిధులను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్ ఎంపిలాడ్స్ నుండి సమకూర్చుడం జరిగింది.

అనంతరం నిర్మలా సీతారామన్ గారి దత్తత గ్రామమైన పెదమైన వానిలంక (పి.ఎం.లంక) గ్రామంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొన్నారు. ఢిల్లీ నుంచి పి.ఎం.లంకకు వస్తే సొంత ఇంటికి వచ్చినట్టు ఉంటుందన్న ఆమె, ఈ గ్రామ అభివృద్ధి సంకల్పంలో గ్రామ ప్రజల భాగస్వామ్యం ఎంతో ఉందని తెలిపారు. 2015లో ప్రధానమంత్రి సన్సద్ ఆదర్శ గ్రామయోజన పథకంలో భాగంగా ఈ గ్రామాన్ని దత్తత తీసుకున్న నాటి నుంచి బయో డీ కంపోజింగ్ టాయిలెట్ల నిర్మాణం, ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న గ్రామస్థుల కోసం నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సాధారణంగా అన్ని చోట్ల సముద్రపు పోటు ఉత్తరం నుంచి దక్షిణానికి ఉంటే, ఈ గ్రామంలో తూర్పు నుంచి పడమరకు ఉంటుందని, ఈ నేపథ్యంలో గ్రామం సముద్రపు కోతకు గురి కాకుండా నూతన సాంకేతికతతో 15 కోట్ల వ్యయంతో కిలోమీటరు మేర సముద్రపు కోత లేకుండా పైలట్ ప్రాజెక్టు చేపట్టనట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ గ్రామాభివృద్ధి కోసం కావలసిన అన్ని చర్యలు చేపడతామని, ఇందు కోసం రాష్ట్రప్రభుత్వం సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి, బి.జె.పి. రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు సహా జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

శ్రీ స్వామీపాపేంద్ర సరస్వతి మహాస్వామి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసిన శంకర్ ఫౌండేషన్ సీఈఓ మణిమాల

నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. మణిమాలను దుశ్శాలువ తో శ్రీ స్వరూపానంద్రేంద్ర సరస్వ తి మహాస్వా మి అభినందించారు .

ఆసుపత్రి మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ, మానవాళికి మరియు సమాజానికి ఆసుపత్రి చేస్తున్న సేవల గురించి ఆనందాన్ని స్వా మీజ వ్య క్తం చేశారు. శారదా పీఠం సందర్శ నలో అమెతో పాటు డిప్యూ టీ జనరల్ మేనేజర్ (సిఆర్ & లైజన్) కె. బంగార్ రాజు పాల్గొన్నారు.

రోజుకు 19 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి

ప్రభుత్వరంగంలో సూపర్ క్రిటికల్ థర్మల్‌పవర్ స్టేషన్ నిర్మాణానికి వైఎస్సార్ శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ లో అత్యధిక సామర్థ్యం కలిగిన మూడో యూనిట్ 800 మెగావాట్లు ఇవాళ పూర్తి సామర్థ్యంతో ప్రారంభించడం దేవుడు ఇచ్చిన అదృష్టంగా భావిస్తున్నట్లు సీఎం జగన్ పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరాకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ థర్మల్ పవర్ స్టేషన్ కోసం గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో రూ.3,200 కోట్లు కేటాయించినట్లు వివరించారు. 3 సంవత్సరాల 4 నెలల కాలంలో ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేసినట్లు తెలిపారు. రాష్ట్ర విద్యుత్ అవసరాల్లో దాదాపు 45 శాతం విద్యుత్ ఉత్పత్తిని ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థలే చేపడుతున్నట్లు సీఎం జగన్ ఈ సందర్భంగా ప్రకటించారు. తక్కువ బొగ్గుతో ఎక్కువ విద్యుత్ వినియోగం వల్ల వాతావరణ కాలుష్యం తగ్గుతుందన్నారు.

12,787 కుటుంబాలకు ప్యాకేజీ అమలు: భూములు ఇచ్చిన రైతులకు గత ప్రభుత్వం హడావిడిగా కేవలం 3,500 మందికి మాత్రమే ప్యాకేజి అమలు చేసిందని సీఎం జగన్ విమర్శించారు. అప్పట్లో ఇచ్చిన రూ. 14,000 కూడా సరిగా ఇవ్వలేదని విమర్శించారు. కానీ నెల్లూరు జిల్లాలో భూములు ఇచ్చిన మొత్తం 12,787 కుటుంబాలకు ప్యాకేజి అమల చేసినట్లు వివరించారు. దీంతో పాటు చంద్రబాబు హయాంలో ప్యాకేజి ఇవ్వకుండా పెండింగ్ లో ఉన్న మొత్తాన్ని విడుదల చేస్తున్నామన్నారు. ఒకవైపు కృష్ణపట్నం పోర్టు, మరోవైపు థర్మల్ పవర్ ప్లాంటు ఈ రెండింటితో ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలనే ప్రభుత్వం అంకుశిత దీక్షతో పనిచేసిందన్నారు. ఈ ప్రాజెక్టుల కోసం భూములిచ్చిన రైతులందరికీ కూడా నిండు మనస్సుతో శిరసు వంచి ప్రత్యేకంగా అభివాదం తెలియజేస్తున్నట్లు సీఎం జగన్ పేర్కొన్నారు. భూములు ఇచ్చిన 326 రైతు కుటుంబాలకు ఇప్పటికే ఉద్యోగాలు ఇచ్చామని, రెండో దశలో మరో 150 కుటుంబాలకు ఉద్యోగాలిచ్చే ప్రక్రియను నవంబర్ లోపు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

కృష్ణ పట్నం పోర్టులో జెట్టీ నిర్మాణానికి శంకుస్థాపన: కృష్ణ పట్నం పోర్టులో మత్స్యకారులకు ప్రయోజనం కల్పించే జెట్టీ నిర్మాణం కోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ రూ. 25 కోట్లతో జెట్టీ నిర్మాణం కోసం సీఎం జగన్ శంకుస్థాపన చేశారు. నూతన జెట్టీతో స్థానిక మత్స్య కారులకు ప్రయోజనం చేకూరనుందని వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 16,337 మత్స్యకార, మత్స్యకారేతర కుటుంబాలకు రూ.36 కోట్లు నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమచేస్తున్నట్లు తెలిపారు. సభలో వ్యవసాయ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఉప్పుకాలువ, వెంకటాచలం రోడ్డు నుంచి తిరుమలమ్మపాలెం హైలెవల్ బ్రిడ్జి కోసం రూ.12 కోట్లు నిధులను కేటాయించాలని సీఎం జగన్ కోరగా సీఎం జగన్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో పాటు నెల్లూరు నక్కలవాగు కృష్ణపట్నం రోడ్డు నుంచి పొటంపాడు వయా బ్రహ్మదేవం వరకు మరో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం కోసం మరో రూ.10 కోట్లు సీఎం జగన్ కేటాయించారు.

స్థానిక ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు నెల్లూరు జిల్లాలో పెన్నానది పై ముదివర్తి, ముదివర్తిపాలెం మధ్య సబ్‌మెర్జబుల్ కాజ్‌వే నిర్మాణం కోసం రూ.93 కోట్లు సీఎం జగన్ కేటాయించారు. ఈ సబ్మెర్జబుల్ చెక్‌డ్యాం నిర్మాణం కోసం ఖర్చుతో సముద్రం నుంచి వచ్చే బ్యాక్ వాటర్‌ను అపగలుగుతామని, తద్వారా నాలుగు మండలాల నీటి సమస్యపరిష్కారం అవుతుందని సీఎం జగన్ వివరించారు. కానీ కేవలం రూ. 93 కోట్లను గత ప్రభుత్వాలు కేటాయించక పోవడంపై చంద్రబాబు ప్రజలకు ఏం సమాధానం చెబుతారని సీఎం ప్రశ్నించారు.

ప్రభుత్వ లక్ష్యాలకు తూట్లు

చర్యలు చేపట్టకపోవడం విడ్డూరం. ప్రభుత్వ లక్ష్యాలకు ఎక్కడ వైద్యాధికారులు తూట్లు పొడుస్తున్న జిల్లా ఉన్నతాధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. అధికారులే కాదు వైఎస్ఆర్సిపి కి చెందిన నాయకులు కార్పొరేటర్లు, ఎమ్మెల్యే స్థాయి ప్రజాప్రతినిధులు కూడా ఇక్కడ సామాన్య రోగులకు కాకుండా వైద్యాధికారులకు వత్తాసు పలకడం వింతగా ఉంది. దీంతో పార్టీ పరువే కాదు.. ప్రభుత్వ లక్ష్యాలు కూడా పూర్తిగా దెబ్బతింటున్నాయనే విషయాన్ని ఆ పార్టీ నాయకులు గుర్తించాల్సి ఉంది.

(జి. రాంబాబు, గాజువాక ప్రతినిధి)

బాలికలు, మహిళలపై జరిగే నేరాల ఛార్జ్‌షీట్లపై తీర్పునివ్వండి : ఎస్పీ

సమావేశం నిర్వహించాలని, ప్రజలను చైతన్య పరిచే విధంగా లోన్ యాప్, సైబర్ నేరాలు, దిశ యాప్, ఫోక్సో చట్టం, మహిళల భద్రతకు రక్షణగా నిలిచే చట్టాలు పట్ల అవగాహన కల్పించాలన్నారు.

ఎస్.హెచ్.ఓ అనకాపల్లి టౌన్ మోహన్ రావు, ఎస్.హెచ్.ఓ అనకాపల్లి ట్రాఫిక్ ఎస్.హెచ్.ఓ. శ్రీను, ఎస్సై అనకాపల్లి రూరల్ ఏఎస్ నర్సింగరావు, ఎస్సై కశింకోట ఏఎస్ ఆదినారాయణ రెడ్డి, అనకాపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

లిబరేరంగంగా మద్యం సేవిస్తున్న వారిపై ఎక్కువ కేసులు నమోదు చేసిన ఎస్.హెచ్.ఓ అనకాపల్లి టౌన్ మోహన్ రావు,ఎస్.హెచ్.ఓ పరవాడ ఈశ్వరరావు, ఎస్.హెచ్.ఓ నర్సీపట్నం టౌన్ గణేష్,

ట్రంక్ డ్రైవ్ ఎక్కువ కేసులు నమోదు చేసిన ఎస్.హెచ్.ఓ అనకాపల్లి ట్రాఫిక్ శ్రీను, పరవాడ ఏఎస్ ఎస్సైలు సురేష్, మల్లేశ్వరరావు, తేజేశ్వరరావు లను జిల్లా ఎస్పీ గౌతమి శాలి అభినందించి, ప్రశంసా పత్రాలను ప్రధానం చేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (క్రైమ్స్) శ్రీ బి.లక్ష్మీనారాయణ, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ బి.సునీల్, ఇన్స్పెక్టర్లు నరసింహారావు, చంద్రశేఖర్, లక్ష్మణమూర్తి, అప్పలనాయుడు, ఎస్సైలు రామారావు, రఘువర్మ జిల్లా సిబ్బంది , ఎస్సైలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

మానవత్వం చాటిన పరవాడ నాయుడు స్వామి పీఠం

పరవాడ, (విశాఖ సమాచారమ్): గతవారం వెన్నెల పాలెం గ్రామానికి చెందిన రాజు అనే అబ్బాయికి యాక్సిడెంట్ జరిగిన విషయం తెలిసినదే పరవాడ గ్రామం నాయుడు స్వామి పీఠంలోని అయ్యప్ప భక్తుల 7300 రూపాయల విరాళం అందజేసి మానవత్వం చాటుకున్నారు ఈ సందర్భంగా. నాయుడు స్వామి (గురు స్వామి) మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం సుమారు 100మంది అయ్యప్పస్వాములతో పీఠం ఏర్పాటుచేసి శబరిమల యాత్ర చేపట్టి ఏడో ఒక స్వచ్ఛంద కార్యక్రమం చేస్తున్నట్లు తెలిపారు.

నటుడు నరసింహరాజుకు విశాఖలో ఘన సన్మానం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆడినా అప్పట్లో అవకాశాలు రావడం కష్టం అయ్యేదని రెండేళ్లపాటు తనకు ఎటువంటి బుకింగ్లు లేవని ప్రముఖ సీనియర్ నటులు నరసింహ రాజు పేర్కొన్నారు. ప్రస్తుతం వారం రోజులపాటు సినిమా ప్రదర్శనకు ఉంటే కాల్టీస్ పరుగుపరుగున వస్తున్నాయని ప్రముఖ నటులు సీనియర్ నటులు నరసింహ రాజు పేర్కొన్నారు. దాసరి కల్చరల్ అకాడమీ విశాఖపట్నం ఆధ్వర్యంలో ఆయనకు దాసరి నారాయణరావు ఆత్మీయ పురస్కారాన్ని ప్రధానం చేశారు. పౌర గ్రంథాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నరసింహ రాజు మాట్లాడుతూ దాసరి నారాయణరావు తనను తిరిగి సినిమాల్లో నటించేందుకు అప్పట్లో గుర్తించి అవకాశం ఇచ్చినందుకు ఆయనకు రుణపడి ఉంటాను అన్నారు. దాసరి నారాయణరావు పేరిట గత 34 సంవత్సరాలుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పీఏ భాస్కరరావు ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో విశాఖకు చెందిన దర్శకులు దుగ్గివలస దివాకర్, యాద కుమార్, నిర్మాత కంచర్ల అచ్యుతరావు, ఆంధ్ర ఆర్టిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షులు సన్ మూర్తి, నటులు ప్రసన్న కుమార్, దాడి సత్యనారాయణ తదితరులు పాల్గొని ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం ఏపీ మా ప్రతినిధులు కిషోర్, రమేష్, రవితేజ, రవీ నాగ్ మల్లికా తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

అంతర్ జిల్లాల వాలీబాల్ పోటీలకు రిఫరీగా సీతారాం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): విజయనగరం జిల్లా బొబ్బిలి రాజా కళాశాలలో నవంబర్ 2 నుండి 4 వరకు జరుగనున్న ఎనిమిదవ అంతర్ జిల్లాల బాలబాలకల వాలీబాల్ ఛాంపియనిస్ పోటీలకు రిఫరీగా అనకాపల్లి గవరపాలెం కు చెందిన నేషనల్ వాలీబాల్ రిఫరీ రాపేటి సీతారాం ఎంపికయ్యారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి టీవీ భగవాన్ దాస్ ఈ పోటీల్లో రిఫరీగా వ్యవహరించాల్సిందిగా సీతారాంకుఆహ్వానం పంపారు. స్థానిక జార్జి క్లబ్ మేనేజర్ గా సీతారాం ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తనను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తున్న రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎమ్మెల్యే పెతకం శెట్టి గణబాబుకు, కార్యదర్శి భగవాన్ దాస్ కు ప్రసాదరాజుకు సీతారాం కృతజ్ఞతలు తెలిపారు. పోటీలలో రిఫరీగా వ్యవహరిస్తున్న క్లబ్బు మేనేజర్ సీతారాంకు క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బుద్ధ కాశి, మల్ల చంద్రశేఖర్, కోశాధికారి ఆళ్ల శ్రీను అభినందనలు తెలిపారు.

గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక శాఖ నిధులు విడుదల

అరకులోయ, (విశాఖ సమాచారమ్): పంచా యతీలకు రాష్ట్రబి ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘ నిధులు విడుదల చేసింది అని గౌరవ అరకు శాసన సభ్యులు చెట్టి పాల్గుణ అన్నారు. మన అరకు నియోజకవర్గానికి సంబంధించి రూ/- 9,0817,279కోట్లు బివిడుదలైన విష యం తెలియచేశారు. మండలం వారీగా ఆర్థిక సంఘ నిధులు ఇలా ఉన్నాయి. అరకు వ్యాలీకి రూ/-11,408,626. అనంతగిరికి రూ/-11,251,107. డుంబ్రిగుడాకి రూ/-10,035,844. హుకుంపేటకి రూ/-10,926,255. పెదబయలుకి రూ/-10,746,513. ముంచింగి పుట్‌కి రూ/-10,501,129. మొత్తం అరకు నియోజకవర్గ పంచాయతీలకు రూ/-9,0817,279 కోట్లు విడుదల అయినట్లు తెలిపారు. పంచాయతీ గ్రామల మౌలిక సదుపాయాల కల్పన కోసం వినియోగించు కోవాలని ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ తెలిపారు. పంచాయతీ లకు కేటహించిన 15th finance రాష్ట్రం ఖర్చు చేసేసింది అన్న వాదనలకు దీనితో ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలకు చెక్ పడింది.

చోడవరం రెవెన్యూ డివిజన్ కోసం పలు సంస్థల డిమాండ్

చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరంలో రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని చోడవరం కి ఎటు చూసినా కేంద్రంగా దగ్గర్లో 26 కిలోమీటర్లు ఉండడంతో పరిసర ఏడు మండలాల ప్రజల సేవల సౌలభ్యం కోసం ప్రజల ప్రయోజనాల కొరకు అభివృద్ధి ఇతర మండలాలకు సాంకేతిక అంశాలు పరిగణలోకి తీసుకొని చోడవరం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని ఆర్కె స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో గురువారం ప్రముఖులు ఫోరం ఫర్ బెటర్ సంఘ సభ్యులు, స్వచ్ఛంద సంస్థల నాయకులు ఆర్ కె ప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నన్నయ్య భట్టు మాజీ ఉప కులపతి ముర్రు ముత్యాల నాయుడు చోడవరం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు ఉద్దేశించి మాట్లాడుతూ ప ఈ రెండు నియోజకవర్గాల పరిధిలో 7 మండలాలు ప్రజలకు వికేంద్రీకరణ గా ప్రజల అభివృద్ధి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రజా సేవలను ప్రజలకు అందుబాటులో సౌలభ్యంగా ఉండేందుక చోడవరం రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని రాజకీయాల కోణంలో కాకుండా పార్టీలకతీతంగా వివిధ స్వచ్ఛంద సంస్థ నాయకులు ప్రజలు ప్రజా ప్రతినిధులు ఎటువంటి స్వార్థపూరితమైనదంటే ఆలోచనతో కాకుండా మానవతా దృక్పథంతో ప్రజల భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అందరూ భాగస్వాములు కావాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి చోడవరం రెవెన్యూ డివిజన్ కేంద్రంపై అన్ని వర్గాల ప్రజల స్వచ్ఛంద సంఘాల సభ్యులు పోరాటం చేయాలని కోరారు

రాజకీయ కోణంలో మండలాల వారీగా విశాఖ కాకుండా దాంతో డీజల్ లో ఉన్న ప్రజల సౌలభ్యంగా 13 మండలాల్లో, 10 మండలాల అభివృద్ధి మండలాలకు సాంకేతిక అంశాలను చోడవరం రెవెన్యూ డివిజన్ కేంద్రం పరిగణలోకి తీసుకోవాలని 10 మండలాల ప్రజలు ప్రాంతం ప్రజలు ఎక్కడ ఉన్నటువంటి నర్సీపట్నం డివిజన్ కి వెళ్లాలి అనుకోవడం ఎంత వరకు సమంజసమని పేదల సౌలభ్యాన్ని ప్రజల అవసరాలను భవిష్యత్ దృష్ట్యా ఆలోచించి చోడవరం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏర్పడిన అఖిలపక్షం చోడవరం రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై నిర్మాణాత్మక కార్యాచరణతో న్యాయ పోరాటం చేసి ప్రభుత్వాన్ని ఒప్పించి మన ప్రాంతమైన చోడవరం రెవెన్యూ డివిజన్ కేంద్రం ఏర్పాటుకు కంకణం కట్టుకోవాలని దీనికి వివిధ రాజకీయ సంఘాలు కార్మిక సంఘాలు చైతన్యవంతులై సంఘటితపరచి చోడవరం రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు నాయి పోరాడి చేయాల్సిన అవసరం ఆసన్నమైందని ఈ నేపథ్యంలో ప్రజల నుండి ప్రజా ప్రతినిధులు దూరదృష్టితో ఆలోచించి ఎటువంటి రాజకీయ స్వార్థం లేకుండా ప్రజల భవిష్యత్తు సామాజిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని రైల్వే డివిజన్ కేంద్రం ఏర్పాటుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో ఫోరం ఫర్ బెటర్ చోడవరం అధ్యక్షులు ఆర్ కే ప్రసాద్, సభ్యులు దేవుడు మాస్టారు, టీవీ రమణ, రిటైర్డ్ ఆర్డీడీ తిరుపతిరావు, పజ్జ ప్రకాష్ రావు, సూర్యనారాయణ రావు, కొండలరావు, సింహాద్రి శీను, దళిత సంఘాల నాయకులు ప్రసాదు తదితర సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జాతీయ టెన్నికాయిట్ పోటీలకు రాష్ట్ర స్త్రీపురుషుల జట్లు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): 46వ జాతీయ స్త్రీ పురుషుల టెన్నికాయిట్ పోటీలు నవంబర్ పదో తారీకు నుండి 14 వ తారీకు వరకు హర్యానా రాష్ట్రం సోని పట్ ల్ జరుగుతాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెన్నికాయిట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మరియు జాతీయ టెన్నికోయిట్ సమైక్య సహాయ కార్యదర్శి కే ఎస్ వి సత్యనారాయణ తెలిపారు. జాతీయ పోటీల్లో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్త్రీపురుషుల టెన్నికాయిట్ జట్టు బుధవారం అనకాపల్లి లో అనకాపల్లి జిల్లా శిక్షణ శిబిరము అనకాపల్లిలో అనకాపల్లి జిల్లా క్రీడాభివృద్ధి అధికారి నగి రెడ్డి సూర్యారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కే ఎస్ వి సత్యనారాయణ అలాగే వ్యాయామ ఉపాధ్యాయుడు జి రాజు కోట్ నాగేశ్వరరావు క్రీడాభివృద్ధి సంస్థ సీనియర్ అసిస్టెంట్ వేణుగోపాల్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీమతి ఎం రాజ్యలక్ష్మి ఉపాధ్యాయులు అప్పలనాయుడు, బి గౌరీ నాయుడు మరియు (పురుషుల) క్రీడాకారులు పీ వినయ్ కుమార్, పి జె ఎం డి రామారావు, యన్. నితిన్, బి పవన్ కుమార్, ఎల్. త్రిమూర్తులు, ఎస్ శివ, స్త్రీల విభాగంలో ఆర్ మౌనిక, పి రేణుక, ఎం ప్రవల్లిక, హేమా మాధురి, జి శ్రావణి, పల్లవి శ్వేతా శ్రీ, కుమారి ప్రవల్లిక పాల్గొంటారని ఈ టీం కి కోచ్ గా అంబేద్కర్ హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు జి రాజు వ్యవహరిస్తారని ఆంధ్రప్రదేశ్ టెన్నికాయిట్ అసోసియేషన్ కార్యదర్శి సత్యనారాయణ తెలియజేశారు.

ఈ ఫామ్ మార్కెటింగ్ విధానంపై అవగాహన సదస్సు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతుకు మొదటిసారిగా సాధికారిక సాధించే దిశగా ఈ ఫామ్ మార్కెటింగ్ విధానాన్ని అమలు చేశారని ఇది రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని అనకాపల్లి మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు పలకా యశోద గురువారం స్థానిక మార్కెట్ కమిటీ పరిపాలన భవనంలో రైతులకు వర్తకులకు ఎంతో లాభదాయకమైన ఈఫామ్ మార్కెట్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పలకా యశోద రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలోవర్తక సంఘం అధ్యక్షులు తమ్మన రమబాబు, వర్తక సంఘం కార్యదర్శి కొణతాల లక్ష్మీనారాయణ , వర్తకులుకు , ఎస్ ఎఫ్ సి ఎల్, ఆఫీసర్స్ తో అవగాహన సదస్సు నిర్వహించారు. రైతుకు సంబంధించి ఎన్నో సమస్యలకు ఈ ఇ-ఫామ్ మార్కెటింగ్ వేదిక పరిష్కారం చూపుతోందని ఇందుకుగాను రైతులకు సమగ్ర అవగాహన కల్పించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి డి శకుంతల వివరించారు. ఇటు రైతులు తమ పండించే పంటలకు పోటీ ధరలు కల్పిస్తూ అటు వర్తకులకు న్యాయమైన సరుకులు అందించే ఒక సమగ్ర సాంకేతిక వేదిక మార్కెట్ అని తెలియజేస్తూ, రైతులు తమ పండించే పంటలకు పోటీధరను కల్పిస్తూ, రైతులకు సంబంధించి అనేక సమస్యలు ఇది చక్కటి పరిష్కారం అవుతుందని జిల్లా వ్యవసాయ అగ్రి బ్రేడ్ మార్కెటింగ్ ఆఫీసర్, బి రవి కిరణ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి మండల అగ్రికల్చర్ ఆఫీసర్స్, ఎల్ ఎఫ్ సి ఎల్ పాల్గొని రైతులు పండించే పంటలకు నాణ్యమైన ఉత్పత్తిని సాధించడానికి మెలుకువలు ఇ-ఫామ్ ద్వారా తెలియజేస్తుందని, ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అనకాపల్లి సూపర్వైజర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిని గెలిపించండి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర అభివృద్ధిని విస్మరించిన వైకాపా ప్రభుత్వానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు లేదని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణఅన్నారు. స్థానిక వేల్పుల వీధి శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో జరిగిన తెలుగుదేశం పార్టీ నియోజక వర్గస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడేరు. ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం టీడీపీ అభ్యర్థి గాదు చిన్ని కుమారి లక్ష్మీ దే అని అన్నారు.ఉత్తరాంధ్రా యువత కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిందేమిటో చెప్పాలని ప్రశ్నించారు. ఉన్నత విద్యావంతులైన కుమారి లక్ష్మి ని గెలిపిస్తే ఉత్తరాంధ్రా యువత, నిరుద్యోగ యువత సమస్యలపై పోరాడుతారని అన్నారు. చిన్ని కుమారి లక్ష్మీ మున్సిపల్ చైర్మన్ గా, కార్పొరేటర్ గా పనిచేసిన పాలనా అనుభవం ఉందని అన్నారు. గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలని కోరారు. గాదు చిన్ని కుమారి లక్ష్మీ అనకాపల్లి ఆడపడుచని, వారిని గెలిపించాల్సిన భాధ్యత అందరిపై ఉందని అన్నారు.ప్రతి గ్రాడ్యుయేట్ దగ్గరకి పార్టీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి టీడీపీ అభ్యర్థి కోసం ప్రచారం చేయాలని సూచించారు. మీ దగ్గరకు వైకాపా నాయకులు ఓటు అడిగేందుకు వస్తే వైస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన జాబ్ క్యాలెండర్ హామీ ఏమైందని ప్రతి ఒక్కరూ ప్రశ్నించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టి బాలాజీ, పార్టీ నాయకులు బొడ్డపు ప్రసాద్, కొణతాల శ్రీనివాసరావు, సరసపల్లి సన్యాసి రావు, పోలారపు త్రినాథ్, కొణతాల రత్నకుమారి, సబ్బవరపు గణేష్, సిద్దిరెడ్డి శ్రీనివాసరావు, ఎంపీటీసీ లు బుద్ధిరెడ్డి అప్పుడు, తోటాడ విజయ్, షేక్ దర్గా, కర్రి బాబీ, సంకర్ల పద్మలత,అనకాపల్లి నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

పంచాంగం

శుక్రవారం 28-10-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
కార్తీక మాసం

తిథి : తదియ ఉ. 10.33
నక్షత్రం : అనూరాధ ఉ. 10.41
వర్జ్యం : మ. 03.54 ల 05.23

సమస్యలతో సతమతమవడం కంటే సాధికుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో నగరంలో ఉన్నారు.

సెల్ : 9440537607

టీ నగర్ పాలెం లో జలజీవన్ మిషన్ పనులు ప్రారంభం

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి మండలం, టీ నగర పాలెం జలజీవన్ మిషన్ లో భాగం గొల్లపాలెంలో 11లక్షలుల తో గురువారం పనులు ప్రారంభించారు. భీమిలి ఎంపీపీ వాసురాజు, సర్పంచ్ పొట్నూర్ ఛాయ గౌతమి చంద్రశేఖర్,పల్ల నీలిమ సన్యాసిరావు, ఎంపీటీసీ, ఉప సర్పంచ్ గారి బంగారు రాజు ఎంపీటీసీ చెల్లూరి నగేష్ ,పార్టీ ప్రెసిడెంట్ బి మంగతతి రాజు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా రమేష్

చింతపల్లి, (విశాఖ సమాచారమ్): చింతపల్లి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా కె రమేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకూ ఇన్ చార్జి సిఐ గా వ్యవహరించిన సన్యాసినాయుడు నుంచి కే రమేష్ బాధ్యతలు చేపట్టారు . స్పెషల్ బ్రాంచ్ సిఐగా విశాఖ సిటీలో విధులు నిర్వహించిన ఆయన ను ఆ శాఖ ఉన్నతాధికారులు చింతపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బదిలీ చేయడంతో ఆయన భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, చింతపల్లి సబ్ డివిజన్ పరిధిలో ఏ ఎస్ పి ప్రతాప్ శివ కిషోర్ ఆధ్వర్యంలో చింతపల్లి సర్కిల్ పరిధిలో లా అండ్ ఆర్డర్ పటిష్టతకు కృషి చేస్తానన్నారు. అదే విధంగా గంజాయి నిర్మూలన, పెండింగ్ కేసుల పరిశీలనను చేపట్టి కేసుల సత్వర పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, అదే క్రమంలో ఏజెన్సీలో విధులు నిర్వహించాలన్న తన చిరకాల కోరిక చింతపల్లి సిఐగా బదిలీ కావడంతో నెరవేరిందన్నారు. స్థానిక ప్రజలతో మమేకమవుతూ ఫ్రెండ్లీ పోలీసులు మరింత ముందుకు తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తానని, ఇటువంటి కార్యక్రమాలు దిగ్విజయంగా పూర్తి చేసేందుకు ప్రజలతోపాటు పాత్రికేయుల సహకారం కూడా అవసరమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై షరీఫ్ మొహమ్మద్ అలీ, సిబ్బంది పాల్గొన్నారు.

ముడిసర్లోవ పార్కును సందర్శించిన నగర మేయర్

అరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ పరిధి 13 వ వార్డులో ముడసర్లోవ పార్కులో జరుగుతున్న పనులను వార్డు అధ్యక్షులు కెల్ల సత్యనారాయణ జీవీఎంసీ అధికారులతో కలిసి నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పరిశీలించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పార్కును చిన్న పిల్లల ఆట వస్తువులు 23 లక్షల రూపాయలతో పనులు జరుగుతున్నాయని అలాగే మరో 2 కోట్ల రూపాయలతో రాక్ పార్కు అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ పార్కును అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులో తేవడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో పార్క్ ఈఈ ప్రసాద్ ,ఏ .ఈ సురేష్, స్ట్రీట్ లైట్స్ ఏ.ఈ ప్రవంతి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిల్లి వీర్రాజు, వెంకటరెడ్డి, శ్రీను, రాజు, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

తడి చెత్త, పొడి చెత్తను వేరు వేరుగా అందించాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): తడి చెత్త ను, పొడి చెత్త ను వేరు వేరుగా అందించాలని మున్సిపల్ కమిషనర్ అప్పలనాయుడు అన్నారు.శానిటరీ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో గురువారం వార్డు పర్యటనలో భాగంగా శానిటేషన్ కార్యక్రమాలను పరిశీలించారు. ఇందులో భాగంగా ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ ఏకలవ్య పాఠశాల & హాస్టల్ మరియు బాలికల వసతి గృహము లని సందర్శించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్కడి నిబ్బందికి తడి చెత్త మరియు పొడి చెత్త వేరువేరుగా ఇవ్వవలెనని & అన్ సైట్ కంపోస్ట్ తయారు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, పొడి చెత్తను మున్సిపల్ వాహనానికి అందించవలెనని తెలియజేయడం జరిగినది. అన్ సైట్ కంపోస్టు తయారీ కొరకు కావలసిన వనరులను సమకూరుస్తామని తెలియజేయడం జరిగినది. ఈ విధముగా తడి చెత్త మరియు పొడి చెత్తను వేరు చేసి ఇవ్వని ఎడల తగిన జరిమానా విధించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం అర్బన్లో జగనన్న గృహ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి ప్రభుత్వంలో గూడు లేని పేద వాడు ఉండకూడదు అనే ఒక గొప్ప ఆశయంతో నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకం ద్వారా రాష్ట్రంలో ఇప్పటికే 30 లక్షలకు పైబలుకు పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వటమే కాకుండా మొదటి దశలో 15 లక్షలకు పైబడి ఇళ్లను మంజూరు చేసి దేశంలోనే ఎక్కడా లేనివిధగా రాష్ట్రంలో భారీ స్థాయిలో గృహనిర్మాణాలు చేయిస్తున్న ఏకైక ప్రభుత్వం మనది అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా పార్వతీపురం నియోజకవర్గం పరిధిలో గల పురపాలక సంఘం పరిధిలో ప్రభుత్వం మంజూరు చేసిన సుమారుగా 3,300 గృహాల నిర్మాణాలు వేగవంతం చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే నిన్న ఇదే అంశంపై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో హౌసింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడమే కాకుండా నేడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్, చైర్ పర్సన్ సమక్షంలో వార్డు సచివాలయంల ఇమ్మునిటరీ సెక్రెటరీలతో కలిసి సచివాలయం స్థాయి గృహ నిర్మాణాలపై సమీక్ష నిర్వహించడం జరిగింది.ఈ సమీక్షలో ప్రధానంగా గృహ నిర్మాణాలకు సంబంధించి సచివాలయంల వారీగా గృహ లబ్దిదారులతో మాటలాడి ఇంకా ప్రారంభం చేయని ఇల్లు నిర్మాణం త్వరిత గతిని ప్రారంభం చేసేలా చర్యలు తీసుకోవాలని అవసరం అతే లబ్దిదారులు కోరుకున్న చోటకు ఇల్లు స్థలాలు ఇవ్వటానికి అయినా సిద్ధంగా ఉన్నాము అని ఎలా అయినా అనుకున్న సమయం లోపు ఇల్ల నిర్మాణాలు పూర్తి జరిగేలా క్రింది స్థాయి నుంచి పై స్థాయి వరకు అధికారులు, ప్రజా ప్రతినిధులు అంతా కూడా కృషి చేసి నిర్మాణాలు పూర్తి అయ్యేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బి గౌరీశ్వరి, కమిషనర్ రామప్పలనాయుడు, ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, కౌన్సిలర్ సభ్యులు, హౌసింగ్ డిఈ, ఏఈ, వర్క్ ఇన్స్పెక్టర్లు, సచివాలయం ఇమ్మునిటరీ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ కొమ్మన తాతారావుకు ఘన సన్మానం

కాకినాడ, (విశాఖ సమాచారమ్): కాకినాడ అంబేద్కర్ భవన్ లో ధన్వంతరి జయంతి ఉత్సవాల అంగరంగ వైభవంగా జరిగాయి ఈ కార్యక్రమంలో ధన్వంతరి నాయి బ్రాహ్మణ సమైక్య ఆంధ్ర ప్రదేశ్ వైస్ చైర్మన్ తుమ్మిడి రామ్ కుమార్ రాష్ట్ర అధ్యక్షులు సుందరపల్లి దీవి గోపాలకృష్ణ సత్య చిల్డ్రన్ హాస్పిటల్ అధినేత డాక్టర్ ఎం వెంకటేశ్వర్లు జిజిహెచ్ కాకినాడ డాక్టర్ వి వెంకటరత్నం రేడియాలజిస్ట్ పిఎంపిఆర్ఎంపి అధ్యక్షులు కొమ్మన తాతారావు మరియు ధన్వంతి నాయి బ్రాహ్మణ సమైక్య కార్యదర్శి కొమ్మన తాతారావు ధన్వంతరి ఉత్సవాలలో ఘనంగా సన్మానించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో సమాజ్ గౌరవ అధ్యక్షులు లంక అప్పారావు జిల్లా అధ్యక్షులు పొన్నాడ సత్యనారాయణమూర్తి కోట ఉమా అచ్యుత రమణ కొమ్మన పోలవరం అతిరథ మహారథులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరాన్ని సందర్శించిన డిఎంహెచ్ఓ

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): యాప్ల ద్వారా పూర్తిస్థాయిలో వైద్య పరీక్షలో గుర్తించాలని పార్వతీపురం మన్యం జిల్లా వైద్యాధికారి బి. జగన్నాథ రావు ఆదేశాలు జారీ చేశారు. మండలంలోని అడ్డాపు శిల గ్రామంలో సబ్ సెంటర్ లో బండ లుప్పి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి ఎన్. యం. కె తిరుమల ప్రసాద్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్యామిలీ ఫిజిషియన్ వైద్య శిబిరాన్ని 104 సిబ్బంది మరియు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరాన్ని పార్వతీపురం జిల్లా వైద్యాధికారి బీ.జగన్నాథ రావు సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న వైద్య తనిఖీలు, నూతనంగా ఏర్పాటుచేసిన యాప్ లో సమాచారాన్ని సేకరించే విధానాన్ని ఆయన పరిశీలించారు. రోగులకు కావలసిన వైద్య సేవలు అవసరమైన మందులు పంపిణీ చేసే విధానాన్ని ఆయన పరిశీలించారు. వైద్య శిబిరానికి రోగులు వచ్చి వారికి కావలసిన పరీక్షలు చేయించుకొని అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కొంతమంది రోగులకు శాస్త్ర చికిత్స నిమిత్తం యాప్ లో నమోదు చేయించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వారి వారి సబ్ సెంటర్ పరిధిలో రోగులలో ప్రతిరోజు వారి ఇళ్లకు వెళ్లి దర్శించి వారికి కావలసిన మందులను పంపిణీ చేయాలన్నారు. గర్భిణీలకు హెచ్బివి టెస్ట్, యూరిన్ టెస్ట్ లు, బిపి, షుగర్, హెచ్బివి, హెచ్ డీ షాప్ తదితర పరీక్షలు చేయించాలి అన్నారు. వారికి పౌష్టికాహారంతో అవగాహన కల్పించాలన్నారు. సిబ్బంది జనవరి నుంచి యాప్ ల ద్వారా పూర్తి సమాచారాన్ని సేకరించనున్నారు. అలాగే గ్రామాల్లో వ్యక్తిగత పరిశు భ్రత, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్. జ్యోతిలక్ష్మి, హెచ్ వి వి నాగమణి, ఎమ్మెల్ హెచ్ బి. శ్రావణి, ఏఎన్ఎం పి. శాంతి కుమారి, హెచ్ ఏ శ్రీధర్, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ప్రాంతంలో ఉన్న హెల్త్ వర్కర్స్ను అక్కడే కొనసాగించాలి

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం ఐటీడీఏ ఉప ప్రణాళిక మండ లాల్లో ప్రజలకు వైద్య లేకుండా చేయిద్దని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పి.రంజిత్ కుమార్ కోరారు.ఈమేరకు ఐటీడీఏ పీఓకి. విన్నువ చరణ్ కు వినతిపత్రం అందజేశారు. గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన, విస్తృతమైన వైద్య సేవలు చేసేందుకు ఐటీడీఏ ఉప ప్రణాళిక మండలాల్లో 2012,15 సంవత్సరం లో నియమితులైన 35 మంది పురుష హెల్త్ అసిస్టెంట్ లను "ఫ్యామిలీ డాక్టర్"పేరుతో విజయనగరం జిల్లాకు పంపండం సరైంది కాదని అన్నారు. ఇలాంటి నిర్ణయం తో గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు తగినంత మంది వైద్య సిబ్బంది లేక వైద్య సేవలు లేకుండా పోతాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ ఆలోచన మానుకోవాలని, ఐటీడీఏ ఉప ప్రణాళిక మండలాల్లో పనిచేసే హెల్త్ అసిస్టెంట్ లను పార్వతీపురం ఐటీడీఏ పరిధిలోనే కొనసాగిం చాలని కోరారు. ఐటీడీఏ పీఓకు కలిసిన వారిలో గిరిజన హెల్త్ అసిస్టెంట్ లు గోవింద, ఉమా తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయులతో పాటు విద్యా శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): పాఠశాలలకు వెళ్లని ఉపాధ్యాయులతో పాటు వారికి సహకరించే విద్యా శాఖ అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ సంఘంప్రధాన కార్యదర్శి పి రంజిత్ కుమార్ డిమాండ్ చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుమ్మ లక్ష్మీపురం మండలం బీరుపాడు మండల పరిషత్ పాఠశాల, ఇజ్జకాయి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యా యులు విధుల్లో లేని వైనాన్ని స్వయంగా ఒక జిల్లా అదికారి గుర్తించిన నేపథ్యంలో తక్షణమేఈ ఉపాధ్యాయులపై ,ఆ మండల విద్యా శాఖ అదికారి(యం ఈ ఓ) పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. గిరిజన ప్రాంతాల్లో పాఠశాలకు వెళ్లని ఉపాధ్యాయులపై జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓ లు దృష్టి పెట్టాలని కోరుతున్నం.చేలకు చేలు జీతాలు తీసుకుని పాఠశాలలకు వెళ్లకుండా ఉపాధ్యాయులు ఉండటం మంచి పద్ధతి కాదని స్పష్టం చేస్తున్నామన్నారు.

మహాత్మాగాంధీపై ఏపీ ఎస్సీ కమిషన్ చైర్మన్ తీవ్ర వివాదాస్పద వ్యాఖ్యలు

అమరావతి: మహాత్మాగాంధీపై ఆంధ్రప్ర దేశ్ ఎస్సీ కమిషన్ వైర్మన్ మారుపూడి విక్టర్ ప్రసాద్ తీవ్ర వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు వైరల్లా మారడంతో ప్రతిపక్షాలు ఆయనతో రాజీనామా చేయిం చాలని సీఎం జగన్ను మండిపడుతున్నాయి. కాగా విక్టర్ ప్రసాద్ కొద్ది రోజుల క్రితం పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు మండలం రాజులుపేటలో ఒక కార్యక్రమంలో పాల్గొ న్నారు. 'గాంధీని మీరంతా మహాత్ముడని అంటే.. నేను దుర్మార్గుడు నీచుడు అంటాను' అని విక్టర్ ప్రసాద్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.' దేశంలో ఓటుహక్కు ఎవరికి ఇవ్వాలనే విషయమై 1932లో నిర్వహించిన రౌండ్ బుల్ సమావేశంలో చర్చ జరిగింది. అప్పుడు గాంధీ అనే దుర్మార్గుడు.. ఈ దేశంలో బ్రాహ్మ ణులు వైశ్యులు రాజులతోపాటు ఒకటి రెండు కులాలకు తప్ప మిగిలిన కులాలకు ఓటుహక్కు అసలు వద్దన్నారు. ఆడవారు ఏ కులంలో పుట్టినా వారికి ఓటుహక్కు విద్య వద్దన్నారు. వారు ఉద్యోగం చేయ డానికి పనికిరారన్నారు. మహిళలకు ఆస్తి హక్కు వద్దన్నారు. అసలు బయటకు రావ డానికే ఏర్పేదన్నారు' అని విక్టర్ ప్రసాద్ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై ప్రతి పక్షాలు తీవ్ర స్థాయిలో మండిపడ్డాయి. మహాత్మాగాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ దుర్భాషాడిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్పు పదవి నుంచి తొలగించి ఆయనపై పట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి టీడీపీ నేత కేఎస్ జవహర్ డిమాండ్ చేశారు. స్వాతం త్ర్యం కోసం పోరాడిన గాంధీని విమర్శించే విక్టర్ లాంటి దేశద్రోహుల్ని పదవుల్లో ఎలా కొనసాగిస్తారని జవహర్ ప్రశ్నించారు. ఇవాళ గాంధీని విమర్శించిన వ్యక్తి.. రేపు అంబేద్కర్ను అవమానిస్తారన్నారు. అలాంటి వారిని జగన్ పాలు పోసి పెంచుతున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే విక్టర్ ప్రసాద్ తన వ్యాఖ్యలను వెనక్కు తీసుకుని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు. అంటరానితనాన్ని రూపుమాపేందుకు పోరాడిన గాంధీ.. దళిత వ్యతిరేకి ఎలా అవుతారని నిలదీశారు.కాగా ఎస్సీ కమిషన్ చైర్మన్గా ఉన్న విక్టర్ ప్రసాద్ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం ఇది కొత్త కాదని అంటున్నారు. ఏపీ ఎస్సీ కమిషన్ చైర్మన్గా బాధ్యతలు చేపట్టగానే తాను ఎవరినీ లెక్కచేయ బోనని.. కలెక్టర్లకు అయినా శిక్షలు విధిస్తానని ఆయన చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఇప్పుడు ఏకంగా మహాత్మాగాంధీనే లక్ష్యంగా చేసుకోవడంతో ఆయనపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రాధాన్యత భవన నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ప్రాధాన్యత భవన నిర్మాణపనులను త్వరగా పూర్తి చేయాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జగనన్న భూ హక్కు, ప్రాధాన్యత భవనాలు, నరేగా , ఉపాధి హామీ పనులు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో ఆయన గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్యం, శానిటేషన్ పనులపై శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఉన్నతాధికారులు గ్రామ సచివాలయాలను తరచూ తనిఖీచేయాలన్నారు. సచివాలయా లలో ఉన్న రెవెన్యూ, సర్వే, పంచాయతీ రాజ్ సహాయకులు ఆర్.ఒ.ఆర్. ప్రక్రియ తక్షణమే ప్రారంభించాలన్నారు. గ్రామాలలో సర్వే నిర్వహించి చెరువులు, రోడ్లు, ప్రభుత్వ భూములను గుర్తించాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ కోన శశిధర్ ఆదేశించారు.

సర్వే బృందాలలో గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో రెవెన్యూ, సర్వే, పంచాయతీ రాజ్ అధికారులు ఉంటారన్నారు. ప్రాధాన్యత భవన నిర్మాణాలపై దృష్టి సారించాలని తెలిపారు. జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఒ. ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో భవనాలు అన్నీ నిర్మాణాలు ప్రారంభించినట్లు చెప్పారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ తో పాటుజిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి. జగన్నాథ రావు, డి.ఆర్.డి.ఎ ప్రాజెక్టు డైరెక్టర్ ఏ. కిరణ్ కుమార్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారి డా.ఎం.వి.జి.కృష్ణ జి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయ అధికారి వి.చిట్టి బాబు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నాగులచవితి ఎపుడు జరుపుకోవాలి?

కార్తీక శుద్ధ చవితి, ఈ 2022 సంవత్సరం శుక్రవారం ఉదయం 10:34ని.లకు అరంభమైనప్పటికినీ శాస్త్రం ప్రకారం వృశ్చిక రాశిలో వచ్చే జ్యేష్ఠ నక్షత్రాన్ని సర్ప నక్షత్రం అంటాం. ఈ నక్షత్రంలో సూర్యుడు ప్రవేశించే తిథే కార్తీక శుద్ధ చవితి. అనే నియమం ప్రకారం, శుక్రవారం ఉదయం 10:42 ని.లకు జ్యేష్ఠ నక్షత్రం ప్రవేశిస్తున్నందున,

రిక్తతిథి అయిన చవితి నియమాన్ని అనుసరించి అపరాన్నానికి ఉండవలసిన నియమం ప్రకారం "శుక్రవారమే ఉదయం 10:42ని.ల తర్వాత జరుపుకోవాలి.

ఈ విశేషమైన పండుగనాడు నాగయ్యను పూజించి, చలివిడీ, వడపప్పు, చిమ్మిలిని తప్పకుండా నైవేద్యంగా సమర్పించాలి. నాగదోషం ఉండేవారు ఈరోజున నాగారాధనను కనుక చేసినట్లయితే అనేక రకాలైన దోషాలు ముఖ్యంగా రాహు,కేతు సంబంధమైన దోషాలు తొలిగిపోతాయి.

ప్రతీ దేవతా స్వరూపానికి పాముతోనే సంబంధం

మనం జాగ్రత్తగా గమనిస్తే, మన ధర్మంలో ప్రతీదేవతా స్వరూపానికి పాముతో సంబంధం ఉంది. ప్రతీ దేవతాస్వరూపం యజ్ఞోపవీతంగా పామును ధరిస్తుంది. అందుకే నాగయజ్ఞోపవీత ధారిణాం అని ప్రతీ దేవతామూర్తిని కొలుస్తాం. అలాగే వినాయకుడి బొజ్జకు కూడా నాగుపాము చుట్టుకుని ఉంటుంది, విష్ణుమూర్తి శేషతల్పంపైనే ఉంటాడు. ఇక పాము పరమశివుడికి ప్రత్యేకమైన ఆభరణం. ఆయన నాగాభరణుడుగా మనం కొలుస్తాం. కుమారస్వామిని సాక్షాత్తూ నాగస్వరూపం కింద పూజిస్తాం. ఇక జాతకరీత్యా రాహుగ్రహాన్ని నాగరూపానికి ప్రతిరూపకంగా చెబుతారు. ఇలా మన సనాతనధర్మంలో ప్రతీ దేవీదేవతలకు పాముతో ఏదోకవిధమైన సంబంధం ఉంది.

నాగుల చవితి పూజ ఎలా చేస్తారంటే

ముఖ్యంగా ఇది పిల్లల బాగోగులకోసం చేసే పండగ. తమ సంతానానికి అన్నివిధాలా బాగుండాలని, ఎలాంటి నాగదోషాలు రాకూడదని, మాతృమూర్తులు ఈ రోజున నాగులచవితి వ్రతాన్ని చేస్తారు. ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కో ఆచారాన్ని బట్టి పూజచేస్తారు. కొందరు ఇంట్లోనే పూజచేస్తే కొందరు పుట్టదగ్గరికి వెళ్లి పూజలను నిర్వహిస్తారు. ఈరోజు ఉదయాన్నే మేలుకొని, అభ్యంగన స్నానాన్ని ఆచరించాలి. ఈరోజంతా ఉపవాసం ఉండాలి. కొందరు రాత్రి భోజనంచేస్తారు. అది వారివారి ఆచారాన్ని బట్టి ఉంటుంది. ఆ తర్వాత ఇంట్లో నాగప్రతిమ ఉంటే దానికి అభిషేకాలు నిర్వహించి, షోడశోపచార పూజను చేసి, నైవేద్యంగా నువ్వులు, బెల్లం కలిపి చేసిన చిమ్మిలిటీ చలిమిడి-దీన్ని బియ్యంపిండి, పాలు కలిపి చేస్తారుటీ ఇక పండ్లు, ఆవుపాలు కొంతమంది కోడిగుడ్లను కూడా సమర్పిస్తారు. ఇక చాలామంది ఈరోజున తప్పకుండా నాగుపాముపుట్ట దగ్గరికి వెళ్లి ధూప, దీప, నైవేద్యాదులతో పూజ చేసి, పుట్టలో ఆవుపాలను పొయ్యాలి. వల్మీకం అంటే పుట్ట, అక్కడున్న మట్టిని తీసుకుని కన్నులకు, చెవులకు రాసుకోవాలి.

నాగపూజ వల్ల ఎలాంటి ఫలితాలు కలుగుతాయంటే..

ఈ రోజు నాగపూజను నిర్వహించడం వల్ల ముఖ్యంగా జాతకంలో ఏవైనా రాహు సంబంధమైన ఇబ్బందులు ఉంటే తొలిగిపోతాయి. సర్పపూజవల్ల సమస్త సర్పదోషాలు తొలిగి, జీవితంలో సుఖసంతోషాలు కలుగుతాయి. ఎవరిజాతకంలోనైనా పితృదోషాలు ఉంటే వారికి అనేక రకాల ఇబ్బందులు కలుగుతాయి. అందుకని అలాంటి వారు ఈరోజున నాగపూజ చేయడం శ్రేయస్కరం. పితృదోషాలు తొలిగి, అనుకున్న కోరిక నెరవేరుతుంది. ఎవరైనా ఏదైనా విషయంపైన ఆందోళన చెందుతున్నా, భయపడుతున్నా, లేదా కడుపునొప్పి, చెవినొప్పి వంటి సమస్యలతో బాధపడుతున్నవారు ఈ నాగులచవితి వ్రతాన్ని కనుక చేస్తే, వాటి నుంచి బయటపడవచ్చు. మీ పూర్వీకులు మొదట నుంచి ఎటువంటి పద్ధతులు పాటిస్తున్నారో అవే పాటించండి. మీకు ఇంటివద్ద పూజలు చేసే సాంప్రదాయం ఉంటే.. అదే కొనసాగించండి. పుట్టవద్దకు వెళ్లి, పాలుపోసి, నైవేద్యాలను సమర్పించే సాంప్రదాయాన్ని పాటిస్తున్నట్లయితే... అదే కొనసాగించండి. మీ పిల్లలకు కూడా మీ కుటుంబసభ్యులు తరతరాలుగా పాటిస్తున్న సాంప్రదాయం గురించి చెప్పి, అవగాహన కల్పించండి.

SITUATION VACANT

Medical representative for 41 yrs old reputed organizagtion at Vizianagaram.
Call :8685663763

DRY FRUITS

Sri Lalithambika "Nutri Home DRY FRUITS. Badam Rs.680/- Cashew Rs. 680/-
Call :7680039666

REQUIRED

COOK (Male / Female) for hostel at Vizianagaram.
Call :9177734568

FOR SALE (HOUSE)

1455qrd Individual house available at Babametta, Vizianagaram.
Call :8500528021

FOR SALE (SITE)

1505qft 24x60 North facing site at Padmavathi nagar, near Sachivalayam, Vizianagaram
Call :8500528021

FOR SALE (HOUSE)

22x48 North facing Individual house available at Babametta, Vizianagaram.
Call :8500528021

Flat For sale:

B5 Layout, Seethammadhara, Near Port stadium East gate."Only 3 floors. Each floor 2 flats only. Over twenty years old. UDS 50.37 sq yds."Lift facility with two scooters parking. Rs. 55 lakhs contact: Sastry 9848197197

Flat For sale

Babametta 2000 sft south faceing 1 flior trible bed room aviable if u want pls call me my contact no 8500528021

Flat For sale

Phool bag area 40×60, 267 sqd West facing .only 16500 any interest **call me now 8500528021**

Flat For sale

Prakruti Realesate YSR nagar.vuda bit South facing 36×45-180sqd just 9500

Flat For sale

VUDA PLOT SALE AT PM PALEM VIZAG"*Location : Siddartha Nagar layout"Pm palem to Baba college Road."Pm palem Last Bustand near."North Facing"160 Sqyds "Sqyd @50000/ site rate Negotiable. "Ready for construction " Contact"MN Real Estate"9441114657

Flat For sale

1360 sq feet . 5ai ratana highest.3bhk celling.. cobordes.. 1st floor.101.. Beside MH school.vizianagram.

Flat For sale

85 cents"Per cent 3 lakhs"East facing "Sangivalasa,tagar apuvallasa"
Contact No: 8500528021

Flat For sale

Site for sale at roluguntla 30 acres with cachew trees (7 lakhs income this year) and coconut trees with farm house "Rs.35lakhs per acre

Flat For sale

Babametta individual house 130 sqrd west faceing if u want pls call me my contact no 8500528021

Flat For sale

Padmavathi nagar 200 sqrd east faceing if u want pls call me my contact no 8500528021

పార్వతీపురంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పోలిస్ శాఖ ఆధ్వర్యంలో జాబ్ మేళా కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీతో కలిసి ఎమ్మెల్యే అలజంగి జోగారావు ప్రారంభించారు. గురువారం పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా పోలిస్ శాఖ ఉన్నతాధికారులు అయిన ఎస్పీ ఆధ్వర్యంలో చేపట్టిన "ప్రేరణ కార్యక్రమం" ద్వారా జేఎంఆర్ రక్షా సమస్త వారిచే నిర్వహించిన మెగా జాబ్ మేళా ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొనడం జరిగినది. ఈ జాబ్ మేళాలో మన్యం జిల్లా పరిధిలో గల ఆసక్తి కలిగిన వందలాది మంది నిరుద్యోగ యువత హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాబ్ మేళా నిర్వాహక సమస్త జేఎంఆర్ రక్షా మనేజర్ ముందుగా మాట్లాడుతూ ఈ జిల్లా ప్రాంతంలో గల ఎంతో మంది నిరుద్యోగ యువతకు ఉపాధి చుపాలనే లక్ష్యంతో జిల్లా ఎస్పీ కోరిక మేరకు ఈ మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అని కావున యువత అంతా కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా ఈ మంచి కార్యక్రమానికి తనను ఆహ్వానించిన జిల్లా ఎస్పీ కి ధన్యవాదములు తెలియచేస్తూ ఉన్నాను అని ఎందుకు అంటే ఒక మంచి ఆలోచనతో జిల్లా పరిధిలో గల వందలాది మంది యువతకు సరి అయిన మార్గ నిర్దేశం లేక, ఉపాధి అవకాశాలు లేక పెడదారులు పడుతున్నారు అని, అసాంఘిక కార్యకలాపాల వైపు మొగ్గు చూపుతున్నారు. అని తెలుసుకుని గత 3 నెలలుగా క్రమకార్యి వారికి ఎలా అయిన ఉపాధి బాట చూపాలనే ఉద్దేశంతో జేఎంఆర్ రక్షా మనేజర్ తో మాటలాడి నేడు ఈ ఉద్యోగ మేళా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది అని కావున యువత అంతా కూడా వారి అర్హత మేరకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇందులో కనీసం 166 సెంటిమీటర్ల ఎత్తు కలిగి, 19 సం" నుండి 33 సం" లోపు గల యువత పదోతరగతి పాస్ సర్టిఫికెట్, వ్యాక్సినేషన్ సర్టిఫికెట్, రేషన్ కార్డు, ఆధార్ కార్డులతో మేళాలో సిద్ధంగా ఉండాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, మున్సిపల్ చైర్ పర్సన్ బి గౌరీశ్వరి, జిల్లా ఏఎస్పీ, డిఎస్పీ, పోలిస్ సిబ్బంది, జేఎంఆర్ రక్షా మనేజర్ తదితరులు పాల్గొన్నారు.

అన్నమయ్య గృహ పునర్నిర్మాణ దీక్షలో జయభారత్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): తిరుమలలో సమతా ఆధ్యాత్మిక మూర్తి అన్నమయ్య గృహాన్ని, ఆంజనేయస్వామి విగ్రహాన్ని, అన్నమయ్య విగ్రహ ప్రాంగణాన్ని పున:ప్రతిష్ఠ చేయాలని కోరుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో జైభారత్ కార్యకర్తల బృందాలు అన్నమయ్య జయంతి నుంచి వినాయక చతుర్థి నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 11,50000 సంతకాలతో కూడిన అన్నమయ్య గృహ సాధన రథయాత్ర ఈ రోజు సాయంత్రము గుంటూరు జిల్లా, పొన్నూరు లోని శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానంను చేరుకుంది.ఆలయ ఈవో శ్రీనివాసరావు శ్రీ విజయ శంకర

స్వామికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు స్వామికి పదకొండు లక్షల సంతకాల పుస్తకాలకు ప్రత్యేక పూజలు చేశారు.

అనంతరం గుంటూరు జిల్లా చేబ్రోలు చతుర్ముఖ బ్రహ్మ దేవాలయ అర్చకులు శ్రీ విజయ శంకర స్వామికి స్వాగతం పలికారు.పదకొండు లక్షల సంతకాల పుస్తకాలకు పూజలు చేశారు.

ఈ కార్యక్రమంలో అన్నమయ్య గృహ సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.త్రిమూర్తులు, జైభారత్ జాతీయ కార్యదర్శి, సత్యనారాయణ గోల, జాతీయ ఉపాధ్యక్షులు జి పి రమణ, అన్నమయ్య గృహ సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొన బాబురావు, జైభారత్ రాష్ట్ర నాయకులు రాఘవ దాస్, సత్యం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాధాన్యతా భవన నిర్మాణాలకు రూ.25 లక్షలు విడుదల

పాడేరు, (విశాఖ సమాచారమ్): ప్రభుత్వ ప్రాధాన్యతా భవన నిర్మాణాలకు రూ.25 లక్షల నిధులు విడుదల రోణంకి గోపాల క్రిష్ణ పేర్కొన్నారు. మరో రూ.25 లక్షల నిధులు విడుదల చేస్తామని చెప్పారు. ఐటిడిఏ కార్యాలయం నుండి 11 మండలాల ఇంజనీరింగ్ అధికారులు, ఎంపిడి ఓలు, ఎటిడబ్ల్యూలు, ఎం ఇ ఓలు, సిడిపిఓలు, ఉపాధిహామీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయం భవనాలు, రైతు భరోసా కేంద్రాలు నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఉపాధిహామీలో లేబర్ మొబలైజేషన్ పెంచాలన్నారు. ప్రతీ రోజు మండలంలో ఇదువేల మందికి పని కల్పించాలని ఎంపిడి ఓలను ఆదేశించారు. ఉపాధి హామీ అధికారులు ఉదయమే క్షేత్ర పర్యటనలు చేసి పనులు పర్యవేక్షించాలన్నారు. మన బడి నాడు నేడు, ఆసుపత్రులలో నాడు నేడు, మిషన్ అమృత్ సరోవర్లో చెరువులు అభివృద్ధి, జగనన్న స్వచ్ఛ సంకల్పం, ఉపాధిహామీ పనులు, సిసిడిపి, ఎస్ సి ఎ టు ఎల్ డబ్ల్యూ ఈ పనులు, స్వాతంత్ర సమర యోధుల మ్యూజియం పనులు, గుల్లేలు నుండి కొండ్రుం రోడ్డు

నిర్మాణపు పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించారు. అంగన్వాడీ భవన నిర్మాణాలు, నాడు నేడు పనుల వ్యయాలను ఆన్ లైన్లో త్వరత్వరగా నమోదు చేయాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నాడు నేడు పనులు చేయకుండా అన్ని రకాల పనులు పూర్తి చేయాలని రహదారులు భవనాల ఇంజనీర్లకు సూచించారు.

ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ, ఇఇడిఏఆర్ ఎం.రాజు, పంచాయతీ రాజ్ కొండయ్య పడాల్, పి ఐ యు ఇ ఇ కె. లావణ్య కుమార్, రహదారులు భవనాల శాఖ ఇ ఇ బాల సుందర బాబు, డి ఎల్ పి ఓ పి.ఎస్ కుమార్, ఉపాధి హామీ ఎపిడి జె. గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ కార్తీక మహాపురాణం

(నిత్య పారాయణ గ్రంథము)

మూడవ రోజు పారాయణము

'ఓ శివధనుస్సుంపన్నా! జనకరాజా! శ్రద్ధగా విను. మనము చేసిన పాపాలన్నింటినీ - నశింపచేయగల శక్తి ఒక్క కార్తీక మాస వ్రతానికి మాత్రమే వుంది.

కార్తీకమాసములో విష్ణుసన్నిధిని ఎవరయితే భగవద్గీతా పారాయణమును చేస్తారో - వారి పాపాలన్నీ కూడా పాము కుబుసములాగా తొలగిపోతాయి. అందునే పదీ పదకొండు అధ్యాయములను పారాయణ చేసే వారు - వైకుంఠానికి క్షేత్రపాలకులవుతారు. ఎవరయితే కార్తీకమాసంలో తులసీదళాలతోగాని, తెలుపు లేదా నలుపు గన్నేరు పూలతో గాని విష్ణుపూజను చేస్తారో - వాళ్లు వైకుంఠానికి చేరి, విష్ణు సమభోగాలననుభవిస్తారు. ఈ కార్తీకమాసంలో హరిహరులెవరి సన్నిధిన్నైనా సరే - ఏ పురాణాన్నయినా సరే ప్రవచించేవారు సర్వ కర్మబంధ విముక్తులవుతారు.

కార్తీక వనభోజనము

శ్లో॥ యః కార్తీకే నితే వనభోజన మాచరేత్
నయాతి వైష్ణవం ధామ సర్వపాపైః ప్రముచ్యతే ॥

కార్తీక మాస శుక్లపక్షంలో వనభోజనము చేసిన వారు - పాపవిముక్తులై విష్ణుధామాన్ని పొందుతారు. జప, హోమ, పూజా, భోజన, తర్పణ ఫలాలతో - పాపీ క్షుద్ర ఛండాలాది అశౌచవంతుల సంభాషణలను వినిన పాపం తుడిచి పెట్టుకు పోతుంది. కాబట్టి మహారాజా! కార్తీకమాస శుక్లపక్షంలో అన్ని రకాల వృక్షాలతో బాటుగా ఉసిరి చెట్టు కూడా వున్న తోటలోనే వనభోజనమును ఏర్పాటు చేసుకోవాలి. ఉసిరి చెట్టు క్రింద సాలగ్రామము నుంచి, గంధ పుష్పాక్షతాదులతో పూజించి, యథాశక్తి బ్రాహ్మణులను ఆహ్వానించి గౌరవించి, వారితో కలసి భోజనము చేయాలి. ఇలా -

కార్తీక మాసములో వనభోజనాన్ని ఎవరయితే నిర్వహిస్తారో, వాళ్లు ఆయా కాలాలలో చేసిన సర్వపాపాల నుంచీ తెములుకుని, విష్ణులోకాన్ని పొందుతారు. జనకజన పతీ! ఈ కార్తీక మహాత్మ్యాన్ని భక్తిశ్రద్ధలతో విన్న బ్రాహ్మణు డొకడు దుర్యోనీ సంకటము నుంచీ రక్షింపబడ్డాడు. కథ చెబుతాను విను.

దేవదత్తోపాఖ్యానము:

పూర్వం కావేరీ తీరములో దేవశర్మ అనే సదాహ్మణుడు వుండేవాడు. అతనొక పరమ దుర్మార్గుడయిన కుమారుడు కలిగాడు. అతని పేరు దేవదత్తుడు. అతగాడి దుష్ట ప్రవర్తనలను గుర్తించిన తండ్రి, అతగాడిని పాపవిముక్తుని చేయాలని సంకల్పించి 'నాయనా! రేజు కార్తీక ప్రాతః స్నానాన్ని ఆచరించు. సాయంకాలమున హరి సన్నిధిలో దీపారాధనమును చేస్తూ వుండు. ఈ విధంగా కార్తీక వ్రతాన్ని ఆచరించి ధన్యుడివికా' అని చెప్పాడు. కాని దుర్వర్తనుడయిన ఆ బ్రాహ్మణ పుత్రుడు - తాటవంటి కట్టుకథలను నమ్మనని, కార్తీక వ్రతాన్ని ఆచరించనని - తండ్రికి ఎదురు తిరిగాడు. అందుకు కివినిన దేవశర్మ తన కుమారుడిని 'అడవిలోన చెట్టు తొర్రలో ఎలుకవై పడి వుండు" అని శపించాడు. శాపానికి భయపడిన ఆ విప్ర కుమారుడు తండ్రి పాదాలబడి, తనకు తరణోపాయం చెప్పమని కోరగా - ఆ తండ్రి 'నాయనా! నీవు ఎప్పుడైతే కార్తీక మహాత్మ్యాన్ని సంపూర్ణముగా వింటావో అప్పుడే నీ ఎలుక రూపము పోతుం దని - శాపవిముక్తి అనుగ్రహించాడు.

దేవదత్తునికి శాపవిముక్తి

పితృశాప కారణంగా అప్పటికప్పుడే మూషికరూపాన్ని ధరించిన బ్రాహ్మణ యువకుడు గజారణ్యములో ఫలవంతమైనదే - అనేక జంతువులకు ఆధారభూతమైనదీ అయిన ఒకానొక మహావృక్ష కోటరములో మనసాగాడు. ఇలా కొంతకాలము గడిచాక, ఒకానొకప్పుడు మహర్షి యైన విశ్వామిత్రుడు శిష్య సమేతంగా కార్తీక స్నానమాచరించి వచ్చి, ఆ ఎలుక వున్న చెట్టు మొదలు నందు విష్ణుడై తన పరివారానికి పరమపావనమైన కార్తీక మహాత్మ్యాన్ని వినిపించసాగాడు.

ఆ సమయంలో దయాహీనుడూ, పాపాలపుట్టా, అడవి జీవాలను హింసించి పొట్టపోసుకునేవాడూ అయిన ఒక కిరాతకుడు ఆ ప్రాంతాలకు వచ్చాడు. పుణ్యపురుషుల దర్శనము వల్ల ఉపకారమేగాని, అపకారము ఏనాడూ జరుగదు. అదే విధముగా, విశ్వామిత్రాది తపోబృంద దర్శనమాత్రం చేత - రవంత పశ్చాత్తాపుడూ - జాని అయిన ఆ కిరాతకుడు వారిని సమీపించి 'అయ్యా! మీరు చెప్పుకుంటున్న కథలేమిటి? అని వింటూంటే - నాకీ కిరాతక జీవితం పట్ల చిరాకు పుడుతోంది. దయ చేసి ఈ రహస్యమేమిటో చెప్పండి' అనగానే, అతనిలో వివేకం విచ్చుకుంటున్న వైనమును గమనించిన విశ్వామిత్రుడు - 'నాయనా! మేము కార్తీక వ్రతాన్ని ఆచరిస్తున్నాము. ఈ కార్తీక మాసములో ఎవరయినా సరే తెలిసిగాని,

తెలియకగాని స్నాన దాన జప తపః పురాణ శ్రవణాదులను చేసినట్లయితే వారు వారి సర్వ పాపాల నుంచి విముక్తులవుతారు. ఈ వ్రతాన్ని భక్తితో ఆచరించే వాళ్లు జీవన్ముక్తులవుతారు " అని తెలియజేశాడు. ఈ విధముగా కిరాతకునికి చెబుతూన్న కార్తీక మహాత్మ్యాన్ని వినడమే తడవుగా - తొర్రలో వున్న ఎలుక తన శాపగ్రస్తరూపాన్ని వదలివేసి, పూర్వ యువ బ్రాహ్మణ రూపాన్ని పొంది - విశ్వామిత్రాదులకు ప్రణమిల్లి తన పూర్వపుగాథను వినిపించి, ఆ ఋషుల నుండి సెలవు తీసుకొని తన ఆశ్రమానికి తరలిపోయాడు. అనంతరము ఆ కిరాతకుడు కూడా విశ్వామిత్రాదుల వలన కార్తీక మహాత్మ్యాన్ని కడ కంటా తెలుసుకొనడం వలన - ఆ జన్మకి కిరాతకుడయ్య కూడా- దేహాంతరన ఉత్తమగతులను పొందాడు. కాబట్టి ఓ జనకుడా! ఉత్తమ గతులను కోరే వారు ప్రయత్నపూర్వకముగా నయినాసరే కార్తీక వ్రతమాచరించాలి. లేదా, కనీసము కార్తీక మహాత్మ్యాన్నయినా భక్తి శ్రద్ధలతో వినాలి.

పంచమోధ్యాయ స్సమాప్తః

షష్ఠాధ్యాయము:

శ్రీ వశిష్ఠుడు చెబుతున్నాడు రాజర్షీ, జనకా! ఈ కార్తీక మాసము ముప్పయి రోజులు కూడా - ఎవరైతే శ్రీమహావిష్ణువును కస్తూరీ, గంధాదులతోనూ, పంచామృతములతోనూ అభిషేకిస్తారో వారికి పదివేల అశ్వమేధాలు చేసిన ఫలితము లభిస్తుంది. కార్తీక మాసములో సంధ్యావేళ విష్ణుసన్నిధిలో దీపారాధనమును చేసినా, దీపదానము చేసినా వారు విష్ణులోకాన్ని పొందుతారు. ప్రతిని శుభ్రపరచి దానితో వత్తిని చేసి, బియ్యప్పిండి లేదా గోధుమ పిండితో ప్రమిదను చేసి అవునేతిని పోసి, ఆ ప్రతిపత్తిని తడిపి వెలిగించి ఒకానొక సదాహ్మ ణుని ఆహ్వానించి, చివరి రోజున వెండి ప్రమిదను, భమిడి వత్తినీ చేయించి, వాటిని బియ్యపు పిండి మధ్యన వుంచి, పూజా నివేదనాదులను పూర్తి చేసి బ్రాహ్మణులకు భోజనము పెట్టి అనంతరము - తాము స్వయంగా

దీపదానమంత్రము : సర్వజ్ఞాన ప్రదం దీపం
సర్వసంప న్ముభావహం ।
దీపదానం ప్రదాస్యామి కళాంతిరస్తు సదా మమ ॥

'జ్ఞానమునూ, సంపదలనూ, శుభములనూ కలిగించే దైవ, దీపదానాన్ని చేస్తున్నాను. దీని వలన నాకు నిరంతరమ శాంతి, సుఖములు ఏర్పడుగాక' అని చెప్పుకుంటూ, పిండితో సహా ఆ దీపాన్ని బ్రాహ్మణునికి దానం చేయాలి. అలా చేసిన వారు అక్షయమైన పుణ్యాన్ని పొందుతారు. ఈ దీపదానము వలన విద్య, జ్ఞాన, ఆయుర్వృద్ధి, అనంతరము స్వర్గభోగాలూ కలుగుతాయి. మనోవాక్కాయ కృత పాపాలన్నీ నసిపోతాయి. నిదర్శనార్థమై ఒక కథను వినిపిస్తాను విను.

లుబ్ధ వితంతువు మోక్షమందుట:

పూర్వం ద్రావిడ దేశములో ఒక అనాథ వితంతు వుండేది. ఆమె రోజూ భిక్షాటనమును చేసి, వచ్చిన దానిలో - మంచి అన్నమునూ, కూరలని విక్రయించి తాను దూషితాన్నముతో తృప్తిపడుతూ డబ్బును వెన కేయసాగింది. ఇతరుల ఇండ్లలో వంట పనులు, కుట్టుపనులు మొదలైనవి చేస్తూ ప్రతిఫలముగా వారి వద్ద కొంత ద్రవ్యాన్ని తీసుకుంటూ ఉండేది. అదిగాక ద్రవ్యభిక్షాటన కూడా చేసేది. ఇలా నిత్య ధనార్జనాలగ్న మానసయైన ఆ వితంతువు డబ్బు సంపాదించడమే తప్ప ఏనాడూ హరినామస్మరణ చేయడం గాని, హరికథనో, పురాణాన్నో వినడంగాని, పుణ్యతీర్థ సేవనమునుగాని, 'ఏకాదశీ ఉపవాసమును గాని చేసి ఎరుగదు. ఇటు వంటి లుబ్ధరాలింటికి దైవవశాన - క్షీరంగ యాత్రికుడైన ఒక బ్రాహ్మణుడు వచ్చి - ఆమె స్థితిని చూసి - ఆమెకు నరకము తప్పదని గుర్తించి, జాలిపడి - ఆమెను మంచి దారిలో పెట్టదలచి - 'ఓ అమాయకురాలా! నేను చెప్పేది శ్రద్ధగా విని ఆలోచించుకో. ఈ తోలు శరీరము వట్టి అశాశ్వతమని తెలుసుకో. నేల, నీరు, నిప్పు, నింగి, గాలి - అనే పంచభూతాత్మకమైనదే ఈ శరీరము. ఈ దేహము నశించాగానే ఆ పంచభూతములు కూడా - ఇంటి కొప్పు మీద కురిసి నలుదిక్కులకూ చెదరిపోయే వాన నీళ్లలా - చెదరిపోతాయి. వీటి మీద నురుగులాటి నీ తనువు నిత్యము కాదు. ఇది శాశ్వతమని నమ్ముకున్నట్లయితే - ఆశల అగ్నిలో పడి మిడతవలె మసి కావడమే తప్ప మేలనేది లేదు. మోహాన్ని, భ్రమలనూ వదలి పెట్టు. దైవ మొక్కడే శాశ్వతుడనీ, సర్వభూతదయకారుడనీ గుర్తించు. నిరతమూ హరిచరణాలనే స్మరించు. కామమంటే - కోరిక, కోపమంటే - దురాగ్రహం, భయమంటే - ఆత్మాత్మీయ భంగత, లోభ మంటే - ధనవ్యయ చింత, మోహమంటే - మమతాహంకారాలు - ఇటు వంటి ఈ అరింటినీ వదలి పెట్టు. నా మాట విని, ఇక నుంచయినా కార్తీకమాసములో ప్రాతఃస్నానాన్ని ఆచరించు. విష్ణు ప్రీతికై భగవదర్పణంగా దీపదానము చెయ్యి,

తద్వారా అనేక పాపాల నుంచి రక్షించబడతావు' అని హితవు చెప్పి, తన దారిన తాను వెళ్లిపోయాడు.

అతగాడి వచోమహిమ వలన ఆమెకు జ్ఞానోదయమైంది. తను చేసిన పాపాలకై చింతించినది. తాను కూడా కార్తీక వ్రతాన్ని చేయాలని సంకల్పించినది. అందుచేత ఆ సంవత్సరములో వచ్చిన కార్తీకమాసానన్నే ప్రాచరణమును ప్రారంభించినది. సూర్యోదయ వేళకల్లా చన్నీళ్ల స్నానమును, హరిపూజ, దీపదానము. పిదప పురాణ శ్రవణము - ఈ విధముగా కార్తీక మాసము నెల రోజులూ ఆచరించి చివరి రోజున చక్కగా బ్రాహ్మణ సమారాధన కూడా చేసినది. తక్కణమే ఆమె బంధాలు నశించిపోయిన దై. విగతానువై విమానారూఢురాలై, శాశ్వత స్వర్గభోగ సౌఖ్యాలను పొందినది. కాబట్టి 'రాజా! కార్తీకమాసములో అస్సిక్కంటే ప్రధానమైనది దీపదానము. తెలిసిగాని, తెలియకగాని ఎవరైతే దీపదానము చేస్తున్నారో వారు తమ పాపాలను నశింప చేసుకొన్న వారే అవుతున్నారు. దీనిని వినినా, చదివినా జన్మసంసార బంధ విముక్తులై విష్ణుభక్త పరాయణులవుతారు.

ఏవం శ్రీస్కాంద పురాణాంతర్గత కార్తీక మహాత్మ్యే
షష్ఠాధ్యాయ స్సమాప్తః
మూడవ రోజు పారాయణము సమాప్తము

ఇవి నానబెట్టి తింటే.. మలబద్ధకం సమస్య మాయం అవుతుంది

మలబద్ధకం అనేది తీవ్రమైన సమస్య. ఈ రోజుల్లో చాలా మందిని ఈ సమస్య వేధిస్తోంది. . దీనిలో ఇబ్బందిపడే వారు.. ఉదయం పూట చెప్పుకోలేని బాధ అనుభవిస్తారు. మలబద్ధకం వల్ల కడుపులో అసౌకర్యంగా, ఇబ్బందిగా ఉంటుంది. అంతేకాదు, మల్దార్లం కోసుకుపోవడం, రక్తస్రావం వంటి సమస్యలు ఎదురవుతాయి. నిశ్చల జీవనశైలి, చెడు ఆహార అలవాట్లు, జంక్ ఫుడ్, వేయించిన ఆహారం, ప్రాసెస్డ్ ఫుడ్, సరిగ్గా నీరు తాగకపోవడం, ఫైబర్ ఎక్కువగా తీసుకోకపోవడం, శారీరక శ్రమ లేకపోవడం, నీరు తక్కువగా తీసుకోవడం, ఆహారంలో ఫైబర్ తక్కువగా ఉండటం, బలహీనమైన జీవక్రియ, రాత్రిపూట ఆలస్యంగా తినడం, నిశ్చల వంటి కారణాల వల్ల మలబద్ధకం వచ్చే అవకాశం ఉంది. ఈ సమస్యను తేలికగా తీసుకుంటే శరీరంలో అనేక అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. మలబద్ధకం దీర్ఘకాలం ఉంటే.. కిడ్నీ సమస్యలు, జీర్ణవ్యవస్థ సమస్యలు, పైల్స్, తలనొప్పి, గ్యాస్, ఆకలి లేకపోవడం, బలహీనత, వికారం, ముఖం మీద మొటిమలు, నల్ల మచ్చలు వంటి సమస్యలు మొదలవుతాయి.

మలబద్ధకం సమస్యను తగ్గించడానికి ఎన్నో చికిత్సలు, మెడిసిన్స్ ఉన్నాయి. మీ డైట్‌లో కొన్ని ఆహార పదార్థాలు చేర్చుకుంటే.. మలబద్ధకం సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు.

మలబద్ధకం లక్షణాలు : పెద్ద పేగు కదలికలు తగ్గడం, మలమూత్ర విసర్జనలో ఇబ్బందులు. మలం గట్టి పడడం, పరిమాణం తక్కువగా ఉండడం. మలవిసర్జన చేయాల్సినట్లు అనిపిస్తున్నా వెళ్లలేకపోవడం. పొట్ట ఉబ్బిపోవడం, నొప్పి. విసర్జన మందగించడంతో చిన్న పేగు, జీర్ణాశయం కదలికలు తగ్గడం, ఆహారం తినాలనిపించకపోవడం.

మెంతులు తీసుకోండి.. మలబద్ధకం సమస్య ఉంటే.. ఒక చెంచా మెంతి గింజలను రాత్రంతా నానబెట్టి, ఉదయాన్నే తినండి. మీరు నిద్రపోయే ముందు గోరువెచ్చని నీటిలో ఒక చెంచా మెంతి పొడిని వేసుకుని కూడా తీసుకోవచ్చు. అధిక వాత దోషం, కఫ దోషం ఉన్నవారికి ఈ రెమెడీబాగా పనిచేస్తుంది. అధిక పిత్త దోషం ఉన్నవారు దీనికి దూరంగా ఉండాలి.

కూరగాయల జ్యూస్.. బ్రేక్‌ఫాస్ట్ తర్వాత, మధ్యాహ్నం భోజనానికి ముందు, సాయంత్రం మీకు ఇష్టమైన కూరగాయలతో చేసిన ఒక గ్లాసు వెజిటబుల్ జ్యూస్ తీసుకోండి. ఇలా చేస్తే మలబద్ధకం సమస్య త్వరగా తగ్గుతుంది. బచ్చలికూర ం టొమాటో ం బీట్‌రూట్ ం నిమ్మరసం ం అల్లం కలిపి ఫ్రెష్ జ్యూస్‌ను తయారు చేసుకోవచ్చు.

ఇవి నానబెట్టి తీసుకోండి.. మలబద్ధకం సమస్యతో బాధపడేవారు ప్రతి రోజూ ఉదయం నానబెట్టిన సబ్జా గింజలు తీసుకుంటే మేలు జరుగుతుంది. ఖాళీ కడుపుతో 1 చెంచా నానబెట్టిన సబ్జా గింజలు తీనాలని నిపుణులు సూచిస్తున్నారు. ఆ తర్వాత రాత్రంతా నానబెట్టిన 5 బాదంపప్పులు, 1 వాల్‌నట్, 3 నల్ల ఎండుద్రాక్షలను తీసుకుంటే మంచిది.

అంజీర్.. అంజీర్‌లో విటమిన్ B6 పుష్కలంగా ఉంటుంది. ఇందులో కరిగే ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణక్రియను సులభతరం చేస్తుంది, మలబద్ధకాన్ని నివారిస్తుంది. రాత్రిపూట నానబెట్టిన అంజీర పండ్లను ప్రతిరోజూ ఉదయం తీసుకుంటే మలబద్ధకం సమస్య తగ్గుతుంది. అంజీర్ పేగు కదలికలను సులభతరం చేస్తుంది.

బొప్పాయి.. ప్రతి రోజూ మధ్యాహ్నం 11 గంటల ప్రాంతంలో, భోజనానికి ముందు 1 కప్ బొప్పాయి తీసుకుంటే మంచిది. భోజనానికి 30 నిమిషాల ముందు ఒక గ్లాసు మజ్జిగ, 1/2 స్పూన్ గ్రౌండ్ ఫ్లాక్స్ సీడ్ తీసుకుంటే మలబద్ధకం తగ్గుతుంది.

ఓట్స్.. ఓట్స్‌లో బీటా-గ్లూకాన్స్ పుష్కలంగా ఉంటాయి. ఇది కరిగే ఫైబర్, ఇది కడుపు పనితీరును ప్రోత్సహిస్తుంది. ఓట్స్ ప్రేగులలో మంచి బ్యాక్టీరియాను పెంచడంలో కూడా సహాయపడతాయి. ఓట్స్ ప్రేగుల పనితీరును ప్రోత్సహించడంలో, మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దీంతో మలబద్ధకం సమస్య త్వరగా తగ్గుతుంది.

నెయ్యి.. నెయ్యిలోని బ్యూటిరేట్ కంటెంట్ మలబద్ధకం సమస్యను దూరం చేయడానికి అద్భుతంగా పనిచేస్తుంది. నెయ్యికి ఉండే.. అయిలి టెక్చర్.. బౌల్ మూమెంట్‌ను బ్రేక్ చేయడానికి సహాయపడుతుంది. ప్రతి రోజూ ఆహారంలో నెయ్యి వేసుకని తిండి.. మీ బౌల్ మూవ్‌మెంట్స్ సలభమవుతాయి. బెల్లం, నెయ్యి రెండూ కలిపి తీసుకుంటే మలబద్ధకం నుంచి విముక్తి పొందచ్చు.

డయాబెటిక్ పేషెంట్స్ ఈ పండు తింటే..

కృష్ణఫలం.. ఈ పండు గురించి చాలామందికి తెలియదు. దీన్ని ప్యాషన్ ఫ్రూట్ అని కూడా పిలుస్తారు. ఈ పండు ఊదా, పసుపు, ఆకుపచ్చ రంగుల్లో దొరుకుతుంది. దీనిపైన తొక్క గట్టిగా, లోపల గుజ్జు విత్తనాలతో మెత్తగా ఉంటుంది. ఈ పండు చాలా జ్యుసిగా ఉంటుంది. ప్యాషన్ ఫ్రూట్‌తో జ్యూస్, షేక్స్ తయారు చేసుకుని తీసుకోవచ్చు. దీనిలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ప్యాషన్ ఫ్రూట్‌లో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్, పొటాషియం, ఫోలిక్ యాసిడ్, ఫైబర్, ప్రొటీన్లు, యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్ ఏ,సి పుష్కలంగా ఉంటాయి. ఈ పండు తింటే ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని చెబుతున్నారు.

షుగర్ పేషెంట్స్‌కు మంచిది..

షుగర్ పేషెంట్స్ ప్యాషన్ ఫ్రూట్ తింటే.. ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. ప్యాషన్ ఫ్రూట్‌లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. డయాబెటిక్ పేషెంట్స్ తరచుగా ప్యాషన్ ఫూటూ తీసుకుంటే.. షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది. ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతుంది, రక్తంలోకి చక్కెరను నెమ్మదిగా విడుదల చేస్తుంది. ప్యాషన్ ఫ్రూట్ ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుంది. దీని విత్తనాలలో 'పసిటానాల్' అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఇన్సులిని సెన్సిటివిటీని పెంచుతుంది. డయాబెటిస్‌కు దూరంగా ఉండాలంటే.. ప్యాషన్ ఫ్రూట్ తీసుకుంటే మంచిది.

గట్ హెల్త్‌కు మంచిది..

పాషన్ ఫ్రూట్‌లో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. డైటరీ ఫైబర్ జీర్ణవ్యవస్థ మెరుగ్గా పనిచేసేలా సహాయపడుతుంది. గట్ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పేగుల ఇన్ఫెక్షన్, మలబద్ధకం సమస్య ఉన్నవారు ఫైబర్ అధికంగా ఉండే ఈ పండు తింటే.. మంచిదని నిపుణులు చెబుతున్నారు. పేగు కదలికలు సులభంగా జరిగేలా ప్రేరేపిస్తుంది. ఫైబర్ కొలెస్ట్రాలను కరిగిం.. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

గుండెకు మంచిది..

ప్యాషన్ ఫ్రూట్ తింటే.. గుండె ఆరోగ్యానికి మంచిది. దీనిలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలోని ఎలక్ట్రోలైట్స్‌ను బ్యాలెన్స్ చేస్తుంది. శరీరంలోని కండరాల పనితీరును నియంత్రిస్తుంది. ప్యాషన్ ఫ్రూట్ తొక్క గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ప్యాషన్ ఫ్రూట్‌లో ఆస్కార్బిక్ యాసిడ్ ఉంటుంది. ఇది కార్డియాక్ ఆటానమిక్ నాడీ వ్యవస్థను మెరుగుపరుస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఆస్కార్బిక్ యాసిడ్ పారాసింపథెటిక్ నాడీ పనితీరు బాగా జరిగేలా సహాయపడుతుంది.

క్యాన్సర్ నుంచి రక్షిస్తుంది..

ప్యాషన్ ఫ్రూట్‌లో యాంటీక్యాన్సర్ గుణాలు ఉన్నాయి. ఈ పండు తరచుగా తీసుకుంటే.. గ్రాస్ట్రిక్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుంది. దీనిలో విటమిన్ ఏ, సీ యాంటీఆక్సిడెంట్ ప్రభావాన్ని ప్రదర్శించి ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరించి క్యాన్సర్‌కు వ్యతిరేకంగా రక్షణను అందిస్తుంది.

కంటి ఆరోగ్యానికి మంచిది..

ప్యాషన్ ఫ్రూట్‌లో విటమిన్ ఎ, విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్ మెండుగా ఉంటాయి. ఇవి కంటి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మాక్యులార్ డీజెనరేషన్, క్యాటరాక్ట్, నైట్ బ్లైండ్‌నెస్‌ను కూడా నివారిస్తుంది. దీనిలో అధికంగా ఉండే.. యాంటీఆక్సిడెంట్ కంటెంట్ ముడతలను తగ్గించడంలో సహాయపడుతుంది.

ఇమ్యూనిటీ పెరుగుతుంది..

ఇందులోని విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్స్ వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. కండరాలు, రక్తనాడులకు మంచిది. మంట, గాయాలు, అలసటల నుంచి ఉపశమనం కలుగుతుంది. ఎముకలు, దంతాలు దృఢంగా ఉంటాయి. ఊపిరితిత్తులు బలోపేతమౌతాయి. శ్వాస సమస్యలు తొలగుతాయి.

వాము వాటర్ తాగితే.. కొలెస్ట్రాల్ ఈజీగా కరుగుతుంది..!



పిండివంటలు, బజ్జీలు, కచోరీ, సమోసాలో.. చిటికెడు వాము వేయాల్సిందే. వాము ఆహారం రుచిని రెట్టింపు చేస్తుంది. ఇది ఆహారానికి రుచి, వాసన ఇవ్వడంతోపాటు.. మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. వామును కడుపు నొప్పి తగ్గించడానికి హోంరెమిడీలోనూ ఉపయోగిస్తారు. దీనివల్ల ఇతర ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని కొంతమందికి మాత్రమే తెలుసు.

ఎసిడిటీ దూరం అవుతుంది.. ఆయుర్వేదంలో వామును జీర్ణ సమస్యలను దూరం చేయడానికి ఔషధంలా వాడతారు. మీరు మలబద్ధకం, కడుపు నొప్పి, గ్యాస్, ఎసిడిటీతో బాధపడుతుంటే.. ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో వాము నీళ్లు తాగండి. వాములో గ్యాస్ట్రిక్ యాసిడ్, జీర్ణక్రియను మెరుగుపరిచే ఎంజైమ్‌లు ఉన్నాయని ఓ అధ్యయనం స్పష్టం చేసింది. జీర్ణక్రియకు సంబంధించిన ఇన్ఫెక్షన్లను నివారించడానికి వాము నీళ్లు ఔషధంలా పనిచేస్తాయి. విరేచనాలతో బాధపడుతున్నవారు వాము నీళ్లను తాగితే ఉపశమనంగా ఉంటుంది. వాము జీర్ణశక్తిని మెరుగుపరిచి ఆకలిని పెంచుతుంది. కడుపు నొప్పిని తగ్గిస్తుంది.

కొలెస్ట్రాల్ కరుగుతుంది.. వాము నీరు చెడు కొలెస్ట్రాల్ (%ణూ%) స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుతుంది. మొత్తం కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్, చెడు కొలెస్ట్రాలను తగ్గించడంలో వాము వాటర్ ఎఫెక్టివ్‌గా పని చేస్తుందని ఎలుకలపై చేసిన ఓ అధ్యయనంలో కనుగొన్నారు. వాము వాటర్ తాగితే గుండెకు మేలు చేసే.. మంచి కొలెస్ట్రాల్ స్థాయి పెరుగుతుంది. వాములో ఉండే నియాసిన్ గుండె సంబంధిత సమస్యలు దరిచేరకుండా కాపాడుతుంది. కొంచెం వామును నీళ్లలో వేసి మరిగించి రోజూ పరగడుపున తాగితే గుండె సంబంధిత వ్యాధులు రాకుండా ఉంటాయి.

బీపీ కంట్రోల్‌లో ఉంటుంది.. హైపర్‌టెన్షన్ గుండె సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది. హైపర్‌టెన్షన్‌తో బాధపడేవారు వాము నీళ్లు తాగితే.. బీపీ కంట్రోల్‌లో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. వాము గుండెలోకి కాల్షియం ప్రవేశించకుండా నిరోధిస్తుంది. వాము రక్త నాళాలను విస్తరిస్తుంది.. ఇది బీపీని అదుపులో ఉంచుతుంది.

ఊపిరితిత్తులకు మంచిది.. వాము ఊపిరితిత్తులు మెరుగ్గ పని చేయడానికి సహాయపడుతుంది. ఈ కాలంలో ఎక్కువ మంది జలుబుతో బాధపడతారు. జలుబుతో బాధపడేవారు వామును ఓ వస్త్రంలో కట్టి వాసన పీలిస్తే ఉపశమనంగా ఉంటుంది.వాములో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్.. మొదలైన గుణాల వల్ల దగ్గు, ఆస్తమా.. వంటి ఆరోగ్య సమస్యల నుంచి విముక్తి కలుగుతుంది.

నోరు శుభ్రంగా ఉంటుంది.. వాము నూనెను టూతపేస్ట్‌ల్లో, మౌత్ వాష్‌ల్లో వాడతారు. ఇది నోటిలోని బ్యాక్టీరియాతో పోరాడి నోటి నుంచి దుర్వాసన రాకుండా చేస్తుంది. అలాగే కొద్దిగా వామును నోట్లో వేసుకుని నమిలినా మంచి రిజల్ట్ ఉంటుంది.

బరువు తగ్గుతారు.. శరీరంలో కొవ్వును కరిగించడానికి వాము వాటర్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. స్థూలకాయం, అధిక బరువు సమస్యతో బాధపడేవారు వారి డైట్‌లో వాము చేర్చుకోండి.

పాదాలకూ వ్యాయామం అవసరమే.. మోకాలి నొప్పి, వెన్ననొప్పి తగ్గుతాయి!

చాలామంది ఏదో ఒక సమయంలో పాదాలు లేదా చీలమండ నొప్పిని అనుభవిస్తారు. పాదాలను బలంగా ఉంచుకోవడం ఈ నొప్పిని తగ్గించడానికి మరియు మొత్తం ఆరోగ్యం మరియు ఫ్లెక్సిబిలిటీని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, పాదాలు, చీలమండలను సాగదీయడం వల్ల కండరాలు ఉత్తమమైన మద్దతును అందిస్తున్నాయని నిర్ధారించుకోవచ్చు. ఈ వ్యాయామాలు పాదాలలో కదలిక పరిధిని కూడా పెంచుతాయి. వీలైనంత కాలం వ్యక్తిని చురుకుగా ఉంచడంలో సహాయపడతాయి.

చాలా ఫుట్ వ్యాయామాలు సరళంగానే ఉంటాయి. వాటిని చేయడానికి పరికరాలు అవసరం లేదు. సాధారణ వ్యాయామ దినచర్యలో భాగంగా ప్రజలు వాటిని ఇంట్లో లేదా జిమ్‌లో చేయవచ్చు. జీవితకాల పాదాల ఆరోగ్యం మరియు చైతన్యం కోసం మీ చలన పరిధిని మరియు శక్తిని పెంచడానికి మీరు వారానికి మూడు రోజులు లేదా ప్రతిరోజూ తరచుగా ఈ సున్నితమైన సాగతీత మరియు బలపరిచే వ్యాయామాలు చేయవచ్చు.

1. బొటనవేలు పైకిలేపడం, కర్ల్ చేయడం: ఈ వ్యాయామం మూడు దశలను కలిగి ఉంటుంది. పాదాలు, కాలి యొక్క అన్ని భాగాలను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. ఈ వ్యాయామం చేయడానికి: కుర్చీలో నిటారుగా కూర్చోండి. పాదాలను నేలపై చదును చేయండి. కాలి వేళ్లను నేలపై ఉంచి, మడమలను పైకి లేపండి. పాదాల బంతులు మాత్రమే నేలపై ఉన్నప్పుడు ఆపండి. మడమలను తగ్గించే ముందు 5 సెకన్ల పాటు ఈ స్థానాన్ని పట్టుకోండి. మడమలను పైకి లేపండి, కాలి వేళ్లను చూపండి. తద్వారా పెద్ద మరియు రెండవ కాలి యొక్క చిట్కాలు మాత్రమే నేలను తాకుతాయి. కిందకు దించే ముందు 5 సెకన్లపాటు పట్టుకోండి. మడమలను పైకి లేపండి. కాలి వేళ్లను లోపలికి ముడుచుకోండి. తద్వారా కాలి చిట్కాలు మాత్రమే నేలకి తాకాలి. 5 సెకన్ల పాటు ఈ స్థానాన్ని పట్టుకోండి. ప్రతి దశను 10 సార్లు పునరావృతం చేయడం ద్వారా ఫ్లెక్సిబిలిటీ, చలనశీలత పెరుగుతుంది.

2. బొటనవేలు సాగదీయడం: బొటనవేలులో విస్తృత కదలికను ఉంచడం ముఖ్యం. ఈ వ్యాయామం చేయడానికి: కుర్చీలో నిటారుగా కూర్చోండి, పాదాలను నేలపై చదును చేయండి. ఎడమ పాదాన్ని కుడి తొడపై ఉంచాలి. వేళ్లను ఉపయోగించి, బొటనవేలును పైకి, క్రిందికి మరియు ప్రక్కకు సాగదీయాలి. బొటనవేలు ప్రతి స్థానంలో 5 సెకన్ల పాటు ఉంచాలి. ఇతర పాదాలకు మారే ముందు దీన్ని 10 సార్లు రిపీట్ చేయండి.

3. టో స్పే: వ్యాయామం చేయడం వల్ల కాలి కండరాలపై నియంత్రణ మెరుగుపడుతుంది. దీన్ని ఒకేసారి రెండు పాదాలపై లేదా ప్రత్యామ్నాయ పాదాలపై చేయవచ్చు. దానిపై ఆధారపడి వారు మరింత సౌకర్యవంతంగా ఉంటారు. కాలి వేళ్లను వీలైనంత దూరంగా విస్తరించండి. 5 సెకన్ల పాటు ఈ స్థానాన్ని పట్టుకోండి. ఈ కదలికను 10 సార్లు పునరావృతం చేయండి. ఒక వ్యక్తి తమ బలాన్ని పెంచుకున్న తర్వాత, వారు కాలి చుట్టూ రబ్బరు బ్యాండ్‌ను లూప్ చేయడానికి ప్రయత్నించవచ్చు.

4. కాలి కర్ల్ : కాలి కర్ల్ చేయడం వల్ల కాలి మరియు పాదాల ఫ్లెక్సర్ కండరాలు ఏర్పడి, మొత్తం బలాన్ని మెరుగుపరుస్తుంది. శరీరం ముందు నేలపై చిన్న టవల్ చేయండి. చిన్న వైపు పాదాలకు ఎదురుగా ఉంటుంది. టవల్ యొక్క చిన్న వైపున ఒక అడుగు కాలి వేళ్లను ఉంచండి. కాలి వేళ్ల మధ్య ఉన్న టవల్‌ను పట్టుకుని, దానిని తన వైపుకు లాగడానికి ప్రయత్నించండి. ఇతర పాదాలకు మారే ముందు ఈ వ్యాయామాన్ని బదుసార్లు పునరావృతం చేయండి.

5. మార్బుల్ పికప్ : మార్బుల్ పికప్ చేయడం వల్ల పాదాలు మరియు కాలి దిగువ భాగంలో కండరాలలో బలం పెరుగుతుంది. పాదాల ముందు నేలపై ఖాళీ గిన్నె మరియు 20 గోళీల గిన్నె ఉంచండి. ఒక అడుగు కాలి వేళ్లను మాత్రమే ఉపయోగించి, ప్రతి పాలరాయిని తీసుకొని ఖాళీ గిన్నెలో ఉంచండి. ఇతర పాదం ఉపయోగించి ఈ వ్యాయామాన్ని పునరావృతం చేయండి.

6. ఇసుక వాకింగ్ : ఇసుక మీద చెప్పులు లేకుండా నడవడం పాదాలు సాగదీయడానికి మరియు బలోపేతం చేయడానికి గొప్ప మార్గం. ఇసుక యొక్క మృదువైన ఆకృతి నడకను మరింత శారీరకంగా డిమాండ్ చేస్తుంది కాబట్టి ఇది సాధారణంగా మంచి వ్యాయామం.

7. కాలి ఎక్స్ టెన్షన్ కాలి పొడిగింపు అరికాలి ఫాసిటిస్‌ను నివారించడానికి లేదా చికిత్స చేయడానికి ఉపయోగపడుతుంది. ఇది నడిచేటప్పుడు మడమలో నొప్పిని కలిగించే మరియు కాలి పైకి లేపడంలో ఇబ్బంది కలిగించే పరిస్థితి. ఎడమ పాదాన్ని కుడి తొడపై ఉంచండి. చీలమండ వైపు కాలి పైకి లాగండి. పాదం మరియు మడమ గ్రాడు దిగువన సాగతీత అనుభూతి ఉండాలి. 10 సెకన్లపాటు పట్టుకోండి. సాగదీసేటప్పుడు పాదాల వంపుకు మసాజ్ చేయడం వల్ల టెన్షన్ మరియు నొప్పి తగ్గుతుంది. ఈ వ్యాయామాన్ని ప్రతి పాదానికి 10 సార్లు చేయండి.

8. బాల్ రోల్ : పాదాల కింద బాల్‌ను రోల్ చేయడం వల్ల వంపులో అసౌకర్యం నుండి ఉపశమనం పొందవచ్చు మరియు అరికాలి ఫాసిటిస్‌తో సంబంధం ఉన్న నొప్పిని తగ్గించవచ్చు.

9. అకిలెస్ స్ట్రెచ్ : అకిలెస్ స్నాయువు అనేది మడమను కాఫ్ కండరాలకు అనుసంధానించే గ్రాడు. ఇది సులభంగా వక్రీకరించవచ్చు, కానీ దానిని బలంగా ఉంచడం పాదం, చీలమండ లేదా కాలు నొప్పికి సహాయపడుతుంది.

పాదాల ఆరోగ్యం మరియు భద్రతా చిట్కాలు :

వ్యాయామం చేసే ముందు క్రుణ్ణంగా వార్మప్ రొటీన్‌ని పూర్తి చేయండి. అరిగిపోయిన బూట్లు వేసుకోవద్దు. పాదాలు మరియు చీలమండలను కండిషన్ చేయడానికి నెమ్మదిగా బలం మరియు ఫ్లెక్సిబిలిటీని పెంచుకోండి. అసమాన ఉపరితలాలను నివారించండి. ముఖ్యంగా నడుస్తున్నప్పుడు. చాలా తరచుగా ఎత్తుపైకి పరుగెత్తకుండా ప్రయత్నించండి. విశ్రాంతి తీసుకోవడం మరియు తగిన చికిత్స తీసుకోవడం ద్వారా గాయం పునరావృతం కాకుండా నిరోధించండి.

చలికాలంలో పెరుగు తినడం ఆరోగ్యానికి మంచిదేనా?

పెరుగు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఉండే పోషకాలు ఎన్నో వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయి. పెరుగులో ప్రోటీన్, కాల్షియం, విటమిన్ B6, బి12 తదితర పోషకాలతో జీర్ణవ్యవస్థ మెరుగ్గా ఉంటుంది. ముఖ్యంగా శరీరానికి తగినంత కాల్షియం అందుతుంది. ఇక ప్రోబయోటిక్‌గా ఉండటం వల్ల పెరుగు శరీరాన్ని అనేక వ్యాధుల నుండి రక్షిస్తుంది. గ్యాస్ సమస్యలను దూరం చేస్తుంది. పెరుగు శరీరంలోని %జూ% స్థాయులను బ్యాలెన్స్ చేస్తుంది. భోజనం తర్వాత పెరుగు తినడం వల్ల ఆహారం బాగా జీర్ణమై జీర్ణవ్యవస్థ బలపడుతుంది. పెరుగు దంతాలు, గోర్లు అలాగే ఎముకల ఆరోగ్యానికి కూడా ఉపయోగకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇందులో కాల్షియం ఉంటుంది. ఇదిలా ఉంటే ఎండాకాలంలో పెరుగు తింటే ఆరోగ్యానికి చాలా మంచిది. మరి చలికాలంలో పెరుగు తినడం మంచిదేనా? అంటే ఈ విషయంలో చాలామందికి చాలా అపోహలున్నాయి. చలికాలంలో పెరుగు ఎక్కువగా తింటే కఫం వంటి సమస్యలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయంటున్నారు.

ఆయుర్వేదం ఏం చెబుతోందంటే?

ఇక ఆయుర్వేదం ప్రకారం చలికాలంలో పెరుగు తినకూడదు. ఎందుకంటే ఆయుర్వేదం ప్రకారం కఫాన్ని పెంచే గుణాలు పెరుగులో అధికంగా ఉంటాయి. అందుకే చలికాలంలో పెరుగు తీసుకోవడం వల్ల జలుబు, దగ్గు తదితర శ్వాసకోశ సమస్యలు వస్తాయి. ఇక రాత్రి వేళల్లో అసలు పెరుగు తినకూడదు. ఇక ఇప్పటికే దగ్గు, జలుబు లేదా శ్వాస సమస్యలు ఉంటే, చలికాలంలో పెరుగు తినకపోవడమే మంచిది. అయితే సైన్స్ ప్రకారం, పెరుగు చలికాలంలో కూడా ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ముఖ్యంగా రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇందులోని కాల్షియం, ఫాస్పరస్, విటమిన్లు వంటి పోషకాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అదే సమయంలో శ్వాస సమస్యలు ఉంటే, రాత్రిపూట పెరుగు తినకూడదని సైన్స్ చెబుతోంది. తింటే మాత్రం ఉబ్బసంలాంటి సమస్యలు తలెత్తుతాయంటోంది.

అయ్యప్ప మాల ధరించిన విద్యార్థులను ఇబ్బంది పెట్టే స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ లో కొన్ని పాఠశాలల్లో అయ్యప్ప మాలధారణ, దుర్గాదేవి, వినాయక ,మాలధారణ వేసుకున్న విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అటువంటి పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆడారి. కుమారస్వామి డిమాండ్ చేశారు. అనకాపల్లి జిల్లాలో కొన్ని ప్రైవేట్ హై స్కూల్ లలో కూడా ఏమాత్రం కల్మషం లేని నిర్మలమైన మనసుతో ఉన్నటువంటి చిన్నారి పిల్లలను అయ్యప్ప మాలధారణ వేసుకొని స్కూలుకు వచ్చిన వాళ్లను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇలాంటి చర్యలకు పాల్పడిన పాఠశాలల యాజమాన్యాలు తక్షణమే తమ యొక్క బుద్ధిని మార్చుకోవాలని లేదనుకుంటే శాఖా పరంగా చర్యలు తీసుకోవాలనీ డీఈవో లకు మెయిల్ ద్వారా అన్లైన్లో ఫిర్యాదు చేసామన్నారు . సంద్యాల జిల్లాలో కూడా ఇటువంటి సమస్య వస్తే స్థానికులు తీవ్రస్థాయిలో స్పందించాలని అలాంటి స్కూళ్లను తక్షణమే గుర్తింపును రద్దు చేయాలని కుమార స్వామి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, పేరెంట్స్ అసోసియేషన్ నేతలు బి. నాగేశ్వరరావు, పి. వరప్రసాద్, కే. శంకర్రావు బొడ్డేడఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా విద్యాశాఖాధికారిణి

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక మండల అభివృద్ధి శాఖాధికారి వారి కార్యాలయం లో" ఉపాధ్యాయులకు మెరుగైన పద్ధతి ద్వారా బోధన" శిక్షణా కార్యక్రమం ను జిల్లా విద్యాశాఖాధికారిణి ఎల్. చంద్రకళ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి కి చదవడం , రాయడం రావాలని,వెనుకబడిన విద్యార్థులకు రోజు ఉదయం ఒక గంట, సాయంత్రం ఒక గంట సమూహాలుగా విభజించి ప్రణాళిక ప్రకారం బోధించాలని తెలియజేశారు. చిత్రాల చార్టులు, మైండ్ మ్యాపింగ్ గూర్చి ఉపాధ్యాయులతో చర్చించారు. మండల విద్యాశాఖాధికారిణి కే.ఏ. బాలామణి మాట్లాడుతూ ఉపాధ్యాయులు శిక్షణ లో నేర్చుకున్న అంశాలతో పాటు మాడ్యూల్ లో ఇచ్చిన అంశాలను క్రోడీకరించి విద్యార్థులకు అర్థమయ్యేరీతి లో బోధించాలని తెలియజేశారు. విద్యార్థులకు అందుబాటులో బోధనా సామాగ్రిని ఉంచాలని చెప్పారు. శిక్షణా కార్యక్రమం లో రిసోర్స్ పర్సన్స్ సర్వాజోస్యుల గౌరీ శంకర్ శాస్త్రి , గరికిన పరదేశి ,సంకల సత్యం , మండల పరిషత్, ముస్సిపల్ పాఠశాలల ప్రాథమిక ,ప్రాథమికోన్నత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తగరపువలసలో మణప్పురం ఫైనాన్స్

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): తగరపువలస లో మణప్పురం అసిస్టెంట్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచి ను తగరపువలస వ్యవసాయ సహకారసంఘం అధ్యక్షుడు అక్రమాని రామునాయుడు ప్రారంభించారు. అతి తక్కువ సమయంలోనే బంగారం పై మణప్పురం బ్యాంకు అందిస్తుందని చెప్పారు. అలాంటి బ్యాంకు తగరపువలస లో ప్రారంభించడం మంచి విషయమనీ అన్నారు. మణప్పురం ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డేవిడ్ రాపీ జోస్ మాట్లాడుతూ కస్టమర్ ఎవరైనా ఫోన్ చేసిన వెంటనే మా ఉద్యోగి వెంటనే వారి దగ్గరకు వెళ్లి బంగారం తూకం వేసి అక్కడికక్కడే రుణం అందించే సౌకర్యం మా బ్యాంకు చేస్తుందనీ తెలిపారు. గృహాల మరమ్మతులుకు,గృహాలు నిర్మాణంనకు,స్థలాలపై కూడా రుణం అందించనున్నామనీ చెప్పారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ కొన శంకర్రావు,అసిస్టెంట్ బ్యాంకు మేనేజర్ కలమట్ల గంగులు, లోవ రాజు, మణికంత నాగరాజు, కొత్త రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సోమశేఖర్ వ్యాసానికి ఆమోదం

కాకినాడ, (విశాఖ సమాచారమ్): నిపుణుల బృందం సిఫార్సు మేరకు ఆర్.సోమశేఖర్ సిద్ధాంత వ్యాసం "విజబుల్ లైట్ ఇంప్యూస్డ్ ఫొటోకెటలిటిక్ డీగ్రేడేషన్ స్టడీస్ ఆఫ్ సెలెక్టెడ్ ఆర్గానిక్ డైస్ అండ్ పాల్యూటెంట్స్ విత్ గ్రాఫీన్ ఆక్సైడ్-నానోటైటానియా కాంపోజిట్స్" జెఎన్టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు కెమిస్ట్రీ విభాగంలో లభించినది. ఆర్.సోమశేఖర్ తన సిద్ధాంత వ్యాసాన్ని విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలోని ఇంజనీరింగ్ కెమిస్ట్రీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా.ఎస్.పాల్ డగ్లస్ అధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో అభివృద్ధి బాటలో స్వర్ణకార కుటుంబాలు

ఏలూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 8 లక్షల కుటుంబ సభ్యులు ఆధారపడినటువంటి స్వర్ణకార సంఘాల సభ్యులకు బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు ఏర్పాటు చేసినటువంటి ముద్ర లోన్లు మొదటి విడతగా 14 పట్టణాల్లో ముద్ర కిషోర్ యోజన పథకం ద్వారా స్వర్ణకారుడికి 4 లక్షల 68 వేల రూపాయలు చొప్పున.5 కోట్ల 47 లక్షల 58 వేల రూపాయలను ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి ఏలూరు శాసనసభ్యులు ఆళ్ళ కాళీ కృష్ణ శ్రీనివాస్ గారు ముఖ్య అతిథిగా ఏలూరు పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం సీనియర్ నాయకుడు కాదలూరి తిలక్ గారి అధ్వర్యంలో జరిగిన సభలో ఏలూరు శాసనసభ్యులు మాజీ ఉపముఖ్యమంత్రి ఆళ్ల నాని విడుదల చేశారు. రాష్ట్రంలోని బిసిల సంక్షేమ కోసం ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఎంతో చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని ఏలూరులోని 117మంది స్వర్ణకారులకు ఒక్కొక్కరికి రూ.4,68,000/- చొప్పున కేటాయించబడిన రూ.5కోట్ల 47లక్షల 56వేల రూపాయల ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు ముద్ర రుణాల చెక్కును మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఆళ్ల నాని చేతుల మీదుగా స్వర్ణకారులకు అందచేశారు. ఏలూరులోని స్వర్ణకారుల సంక్షేమ కోసం ఎమ్మెల్యే ఆళ్ల నాని అందించిన సేవలను ఈ సందర్భంగా స్వర్ణకారుల సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు కర్రి.వేణు మాధవ్, కాదలూరి తిలక్ కొనియాడారు. స్వర్ణ కారుల సంక్షేమ భవన నిర్మాణం కోసం ఎమ్మెల్యే ఆళ్ల నాని ని కోరగా 600 గజాల స్థలాన్ని కేటాయించటమ్ ఎన్నటికీ మరువలేమని అన్నారు.అంతే కాకుండా భవన నిర్మాణానికి కూడా తనవంతుగా రూ.10లక్షల రూపాయలు నిధులు అందించటం తో పాటు ఎంపీ నిధులు నుంచి కూడా మరో రూ.15లక్షల రూపాయలు అందించేలా సహకరించారని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ ఆళ్ళనానిని స్వర్ణకారులు సత్కరించారు. ఈసందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఆళ్ల నాని మాట్లాడుతూ రాష్ట్రంలోని బీసీ వర్గాలకు ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి కొండంత అండగా నిలిస్తున్నారని అన్నారు. బీసీల సంక్షేమానికి సహకరించేలా అనేక సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారని ఆళ్ల నాని తెలిపారు. బిసిల సంక్షేమం తో పాటు రాజ్యాధికారంలో కూడా బీసీలకు అధిక ప్రాధాన్యత కల్పించేలా ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని, ప్రభుత్వ నామినేటెడ్ పదవుల నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ కమిటీల వరకు బీసీలకు అత్యధిక ప్రాధాన్యత నిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో ప్రభుత్వం బీసీలకు అండగా నిలుస్తుందని ఆళ్ల నాని తెలిపారు. స్వర్ణకారులకు అందిన ఈ రుణాలను సద్వినియోగం చేసుకుని వారు మరింత అభివృద్ధి చెందాలని, త్వర లోనే మిగతా స్వర్ణకారులకు కూడా రుణాలు అందేలా సహకరిస్తామని తెలిపారు. ఏలూరులోని స్వర్ణకార కుటుంబాలకు ఎల్లప్పుడూ అన్ని విధాలా తాను అండగా ఉంటాను అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఆళ్ల నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, డిప్యూటీ మేయర్లు గుడిదేసి శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్ బాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ నెరుసు.చిరంజీవులు, వైఎస్సార్ సీపి నాయకులు MRD బలరాం, SMR పెదబాబు, కార్పొరేటర్లు పైడి.భీమేస్వర రావు, సుంకర చంద్రశేఖర్, వంకదారు ప్రవీణ్, రాష్ట్ర స్వర్ణకారులు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్రి.వేణు మాధవ్, స్వర్ణకారుల సంఘం నాయకులు కాదలూరి తిలక్, బొడ్డురి నాగభూషణం, రేపాక దుర్గా ప్రసాద్, తుంపాల సాయికృష్ణ, చొబే, లంకలపల్లి వర ప్రసాద్, ఏలూరు బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ పాట్నూరి ప్రవీణ్ కుమార్, వైఎస్సార్ సీపి నాయకులు గూడూరి హేమ దుర్గా ప్రసాద్, విజయ్ కుమార్ జైన్, ఏలూరులోని స్వర్ణకారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభాపూర్వకంగా విశాఖపట్నం ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ ఎం శుభకర్ గారికి డిప్యూటీ జోనల్ మేనేజర్ ఎన్ జేజేశ్వరరావు కు ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్ సభ పూర్వకంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

జగన్ ప్రభుత్వంలో బీసీలకు ఒరిగిందేమీ లేదు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): బీసీలను ఉద్ధరిస్తామని కార్పొరేషన్ పెట్టి రెండు సంవత్సరాలు అవుతున్న వాటి వల్ల బీసీలకు ఒరిగేదేమీ లేదని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు వైసీపీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. మొత్తం 139 బీసీ కులాలకు గాను వైసీపీ ప్రభుత్వం బీసీలకు 56 కార్పొరేషన్లను సృష్టించి 728 చైర్మన్, డైరెక్టర్లను పదవులను ఎవరి కులం పరిధిలో వారికి ఇచ్చారని మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించిగా చైర్మన్ డైరెక్టర్లు అన్ని జిల్లాలకు ప్రాతినిధ్యం కల్పించాలని చెబుతున్న వాస్తవానికి చాలా జిల్లాలకు ప్రాతినిధ్యం కల్పించ లేదని నాగ జగదీష్ తెలిపారు. కులాలు పుట్టుక, జీవన శైలి, సామాజిక న్యాయం గురించి ఏమాత్రం తెలియని వారు కార్పొరేషన్ లో డైరెక్టర్లుగా నియమించారని నాగ జగదీష్ మండిపడ్డారు. బీసీ కులాల అభివృద్ధికి పాటుపడుతున్నామని ప్రకటన గుప్పిస్తున్న వైసీపి ప్రభుత్వం ఆచరణలో బీసీ కులాల అభివృద్ధికి కనీసం చర్యలు తీసుకోవడం లేదని అత్యంత వెనుకబడిన కులాలు, సంచార జాతులను,ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, సామాజిక రంగాల్లో అభివృద్ధి చేయవలసిన రాజ్యాంగ బాధ్యతను ఈ ప్రభుత్వం విస్మరిస్తుందని నాగ జగదీశ్ వ్యాఖ్యానించారు. బీసీ కార్పొరేషన్లను ఉత్సవ విగ్రహాలుగా మార్చారని నిధులు కేటాయించడం లేదని కార్పొరేషన్ చైర్మన్ లకు డైరెక్టర్లకు జీతాలు మాత్రమే కేటాయిస్తున్నారని అట్టడుగున్న బలహీన వర్గాలకు , కుల వృత్తులు చేసుకునే వారికి గతంలో బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మంజూరు చేశారని వారి అభ్యున్నతికే అనేకమైన పథకాలను ప్రవేశపెట్టిన ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని ఆదరణ స్కీం లో కులవృత్తుల వారికి అనేకమైన పరికరాలు ఏర్పాటు చేసి పంపిణీ చేసే సమయంలో ఎన్నికలు రావడంతో గోడౌన్ లో మురుగు పొన్నాయని కనీసం వాటిని పంపిణీ చేయాలనే ఆలోచన లేకుండా ప్రభుత్వ ధనాన్ని వృధా చేస్తున్నారని నాగ జగదీష్ మండిపడ్డారు. కరోనా సమయంలో కులవృత్తులు చేసుకున్నవారు ఆర్థికంగా దెబ్బతిన్నారని చేతి వృత్తుల వారు కూడా ఆర్థికంగా చితి కపాయారని రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ రుణాలు ఇవ్వకపోగా కనీసం బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించడంలో కూడా ప్రభుత్వం ముందుకు రావడం లేదని నాగ జగదీష్ ఘాటుగా విమర్శించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి కూడా బీసీ కులాలను అక్కున చేర్చుకుని వారికి విద్య ఉద్యోగ రాజకీయ సామాజిక రంగాల్లో ఎన్టి రామారావు,చంద్రబాబు నాయుడు ప్రభుత్వం హయాంలోనే బీసీలకు నూటికి నూరు శాతం న్యాయం జరిగిందని నాగ జగదీష్ ఘంటాపదంగా చెప్పారు.

నవంబరు 10న యువజనోత్సవాలు

విజయనగరం: యువజనోత్సవాలు, జగనన్న క్రీడా సంబరాలు జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి అధికారులను ఆదేశించారు. యువజనోత్సవాలు, ఫిట్ ఇండియా రన్, జగనన్న క్రీడా సంబరాలపై సంబంధిత అధికారులతో, గురువారం ఆన్‌లైన్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని విద్యాసంస్థలు, ప్రభుత్వ సంస్థల్లో అక్టోబరు 31 వరకు ఫిట్ ఇండియా రన్ నిర్వహించాలని ఆదేశించారు. 8వ తరగతి ఆపై చదువుతున్న విద్యార్థులంతా ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. ఒక కిలోమీటరు నుంచి నాలుగు కిలోమీటర్లు వరకు, కనీసం వంద సంస్థల్లోనైనా ఈ రన్ నిర్వహించాలని చెప్పారు. దీనిలో భాగంగా, సమైఖ్యతా స్ఫూర్తిని చాటేబిలూనా సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినం అక్టోబరు 31న జిల్లా కేంద్రంలో భారీ ఎత్తున యూనిటీ రన్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు.

నవంబరు 10 వ తేదీన జిల్లా స్థాయిలో పెద్ద ఎత్తున యువజనోత్సవాలను నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. వయసు 15 నుంచి 29 వరకు ఉన్న పౌరులంతా ఈ ఉత్సవాల్లో పాల్గొని, తమ ప్రతిభను ప్రదర్శించాలని సూచించారు. సామాన్య ప్రజలతోపాటు సాంఘిక సంక్షేమ, బిసి సంక్షేమ, గిరిజన సంక్షేమ విద్యాసంస్థలు, హాస్టళ్ల విద్యార్థులు సైతం ఈ ఉత్సవాల్లో పాల్గొనేలా చూడాలన్నారు. ఆయా అంశాల్లో పాల్గొనేందుకు నవంబరు 8వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన వారిని, డిసెంబరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు, అక్కడ విజేతలను జాతీయ స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు. ముందుగా కళాశాల స్థాయిలో పోటీలను నిర్వహించి, అక్కడి విజేతలను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయాలని సూచించారు.

జగనన్న క్రీడా సంబరాల ద్వారా, యువతలోని క్రీడా ప్రతిభను వెలికి తీయాలన్నారు. విజేతలకు సిఎం నగదు బహుమతిని ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో జగనన్న స్పోర్ట్స్ క్లబ్‌లు చురుగ్గా పాల్గొనేలా చైతన్య పరచాలన్నారు. క్రికెట్, కబడ్డీ, బ్యాడ్‌మింటెన్, వాలీబాల్ క్రీడాంశాల్లో నియోజకవర్గ, జిల్లా, జోనల్ స్థాయిల్లో ఈ పోటీలను నిర్వహించాలని చెప్పారు. క్రికెట్, బ్యాడ్మింటెన్ క్రీడల్లో జోనల్ స్థాయి పోటీలు కూడా జరుగుతాయని చెప్పారు. నవంబరులోగా నియోజకవర్గ స్థాయిలో, డిసెంబరులో జిల్లా స్థాయిలో పోటీలను నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు.

సమావేశంలో సెట్వీజ్ సిఇఓ బి.రామానందం, మున్సిపల్ కమిషనర్ ఆర్.శ్రీరాములనాయుడు, జిల్లా యువజన సమన్వయాధికారి విక్రమాదిత్య, డిఇఓ కె.వెంకటేశ్వర్రావు, సమగ్ర శిక్ష ఎపిసి డాక్టర్ స్వామినాయుడు, చీఫ్ కోచ్ అప్పలనాయుడు, వివిధ శాఖల సంక్షేమాధికారులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ లో రాష్ట్ర అవతరణ వేడుకలు

విజయనగరం: రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నవంబర్ 1వ తేదీన కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ సూర్యకుమారి తెలిపారు. ఉదయం 10 గంటలకు జాతీయ పతాకం ఆవిష్కరణతో వేడుకలు మొదలవుతాయని పేర్కొన్నారు. 10-30 గంటలకు అతిథుల సందేశాలు వుంటాయని పేర్కొన్నారు. జిల్లా అధికారులంతా వారి సిబ్బందితో ఈ వేడుకలకు హాజరు కావాలని తెలిపారు.

పి.పి.జి.ఎల్.ఐ. ప్రీమియం గరిష్ట పరిమితిలో మార్పులు

విజయనగరం: రాష్ట్ర ప్రభుత్వం పి.ఆర్.సి.-2022ని అనుసరించి పి.పి.ప్రభుత్వ బీమా(పిపిజిఎల్ ఐ)కు సంబంధించి నిర్బంధ ప్లాట్ రేట్లను, గరిష్ట పరిమితిని సవరిస్తూ జి.ఓ.ఎం.ఎస్.నెంబర్ 198 తేదీ 18-10-2022లో ఉత్తర్వులు జారీ చేసిందని ప్రభుత్వ బీమా సహాయ సంచాలకులు కే.కనకరం బాబు తెలిపారు. ఈ జి.ఓ. ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులు, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు, ప్రజా రవాణా ఉద్యోగులకు ప్రభుత్వ బీమాకు అర్హమైన వయస్సును 21 నుంచి 57 సంవత్సరాల వయస్సుగా నిర్ధారించడం జరిగిందని వెల్లడించారు. 57 సంవత్సరాల వయస్సు దాటిన తదుపరి పంపిన ప్రతిపాదనలు ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించడం జరగదని, అటువంటి మొత్తాలను ఇన్స్యూరెన్స్, బోనస్ లేకుండా అసరికాని మొత్తాలుగా పరగణించి చందా దారులకు తిరిగి చెల్లించడం జరుగుతుందని పేర్కొన్నారు.

గతంలో అమలు చేసిన గరిష్ట ప్రీమియం పరిమితి 20 శాతంను జి.ఓ.198 ద్వారా రద్దు పరచి అన్ని పాలసీల గరిష్ట ప్రీమియంను ప్రస్తుత మూల వేతనంపై 15శాతం వరకు పెంపుదల జరుపుకునే విధంగా మార్పులు చేయడం జరిగిందని పేర్కొన్నారు. మూల వేతనంపై 8 శాతం కన్నా పైబడి ప్రీమియం చెల్లించిన ఉద్యోగులు, వారి గత మూడు సంవత్సరములలో మెడికల్ లీవ్ లు వాడుకొని వుంటే వాటి వివరాలను డి.డి.ఓ. వారిచే ధ్రువీకరించి, సివిల్ సర్జన్ లేదా అసిస్టెంట్ సివిల్ సర్జన్ చే జారీ చేసిన గుడ్ హెల్త్ సర్టిఫికేట్ ను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు ప్రీమియం జమ కాబడిన తేదీ నుండి మొదట పాలసీ జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా ఉద్యోగి ఒక సంవత్సరం సర్వీసు విజయవంతంగా పూర్తి చేసిన తదుపరి మాత్రమే వారికి గరిష్ట ప్రీమియం లు 15శాతం వరకు పెంపుదల జరుపుటకు అవకాశం ఉంటుందని ఏ.డి. కనికరం బాబు పేర్కొన్నారు.

ఆధార్ అప్‌డేట్‌కు ప్రత్యేక మొబైల్ శిబిరాలు



కాకినాడ, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కాకినాడ జిల్లాలో ఆధార్ సేవలు అందుబాటులో ఉన్న 62 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో అక్టోబర్, నవంబర్‌లో వారం రోజులు చొప్పున ప్రత్యేక మొబైల్ ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సచివాలయాలతో అనుసంధానించిన పాఠశాల/సచివాలయంలో క్యాంపులు నిర్వహించి విద్యార్థులతో పాటు స్థానికుల ఆధార్ కార్డులో ఫొటో, బయోమెట్రిక్, ఐరిస్ తదితర సమాచారం అప్‌డేట్ చేసుకునేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అయిదేళ్లకు ఒకసారైనా ఆధార్ వివరాలను అప్‌డేట్ చేసుకుంటే ఆర్థిక లావాదేవీలు నిర్వహించుకునేందుకు లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. అక్టోబర్ నెలకు సంబంధించిన మొబైల్ క్యాంపుల షెడ్యూల్ వివరాలు ఇప్పటికే ఆయా సచివాలయాల పరిధిలోని వాలంటీర్ల వద్ద అందుబాటులో ఉన్నాయని.. ఈ మొబైల్ ఆధార్ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఇలక్కియ సూచించారు.

మిల్క్ ప్లాంట్లపై సమీక్ష

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జిల్లాలో మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్(ఎంపీఎఫ్), బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ (బీఎంసీయు), ఆటోమాటిక్ మిల్క్ కూలింగ్ యూనిట్ (ఏఎంసీయు)లకు అవసరమైన భూసేకరణ, నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టరు, జాయింట్ కలెక్టరు ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం ఎంపీఎఫ్, బీఎంసీయు, ఏఎంసీయు లకు అవసరమైన భూ సేకరణ, నిర్మాణ పనుల్లో పురోగతి తదితర అంశాలపై ఆంధ్రప్రదేశ్ డెయిరీ సంస్థ వీసీ,ఎండీ అహ్మద్ బాబు అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కాకినాడ కలెక్టరేట్ నుంచి ఇంచార్జ్ కలెక్టరు, జాయింట్ కలెక్టరు ఎస్ ఇలక్కియ.. మార్కెటింగ్, పశుసంవర్థక, సహకార, జిల్లా గ్రామీణాభివృద్ధి తదితర శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. వీసీ ఆనంతరం జిల్లా ఇంచార్జ్ కలెక్టరు ఎస్.ఇలక్కియ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 132 బిఎంసీయులకు గాను 120 భవనాలకు స్థల సేకరణ పనులు పూర్తి చేయడం జరిగిందని, 171 ఏఎంసీయులకు 146 భవనాలకు స్థల సేకరణ పనులు పూర్తయ్యాయన్నారు. జిల్లాలో ఎంపీఎఫ్, బిఎంసీయు, ఏఎంసీయు భవనాలకు అవసరమైన స్థల సేకరణ పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. స్థలం సేకరణ పూర్తయిన చోట నిర్మాణ పనులు వేగవంతం చేసే విధంగా చూడాలని ఇన్చార్జ్ జాయింట్ కలెక్టరు ఎస్ ఇలక్కియ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా పశుసంవర్థక శాఖ జేడీ ఎస్.సూర్యప్రకాశరావు, మార్కెటింగ్ ఏడీ కె.ఆర్.ఆర్.నాగేశ్వరరావు, డీసీఓ బికె.దుర్గాప్రసాద్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు స్వీపింగ్ వాహనాలను ప్రారంభించిన నగర మేయర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు కొనుగోలు చేసిన 6 రోడ్డు స్వీపింగ్ వాహనాలను గురువారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, కమిషనర్ పి. రాజాబాబు తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగర పరిశుభ్రతకు స్వీపింగ్ వాహనాలు అవసరం ఉన్నందున 15వ ఆర్థిక సంఘ నిధులతో సుమారు రూ.8.35 కోట్ల వ్యయంతో వాహనాలని కొనుగోలు చేయడం జరిగిందని, ఒక్కొక్క వాహనం 6.5 క్యూబిక్ మీటర్ల తడి-పొడి వ్యర్థాలు సామర్థ్యం గల ఎనిమిది యంత్రాలను కొనుగోలు చేస్తున్నామని, ప్రస్తుతం 6 యంత్రాలు నేడు ప్రారంభించడం జరిగిందని, త్వరలో మిగిలిన 2 వాహనాలను జివిఎంసికి వస్తాయని తెలిపారు. వీటిని 8 జోన్లకు కేటాయించి రోడ్డు ఇరువైపుల మార్జిన్లలో ఉన్న వ్యర్థాలను శుభ్రం చేయడం జరుగుతుందని తెలిపారు. నగర సుందరీకరణలో భాగంగా ఈ యంత్రాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.

ఆలోచనలే అభివృద్ధికి పునాదులు : ప్రసాదరెడ్డి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సమాజంలో సమస్యలే యువతకు అవకాశాలు కల్పిస్తాయని ఏయూ పీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఏయూ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో గురువారం విభాగ పూర్వ ఆచార్యులు విజయశాంతి స్మృత్యర్థం నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ నేడు మేధో ఆధారిత సమాజంలో మనం జీవనం సాగిస్తున్నామని, యువతకు నవ్య ఆలోచనలే పెట్టుబడిగా నిలుస్తాయన్నారు. స్టార్టప్, ఎంటర్‌ప్యూనర్‌షిప్‌లను పెద్దెత్తున ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. ప్రపంచాన్ని మార్చే శక్తి ఒక ఆలోచనకు ఉందన్నారు. దీనికి అనుగుణంగా ప్రతీ రెండు సంవత్సరాలకు కరికులంలో మార్పులు చేయడం జరుగుతోందన్నారు. ప్రయోగం చేయడం, ప్రయత్నం చేయడం యువత అలవాటు చేసుకోవాలన్నారు. ఆచార్య విజయశాంతి ఆలోచనలు, ఆమె అనుసరించిన విలువలను భవిష్యత్ తరం ఆచరణలో చూపాలని సూచించారు.

ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు మాట్లాడుతూ విభాగానికి, కళాశాల అభివృద్ధికి విజయశాంతి ఎనలేని సేవలు అందించారని గుర్తుచేసుకున్నారు. స్పేస్ సైన్స్ రంగంలో ఏయూ అడుగిడటం జరుగుతోందన్నారు. ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ మూర్తి రిమెల్ల 'కాంటెంపరరీ రీసెర్చ్ ఎవెన్యూస్ ఆన్ స్పేస్ టెక్నాలజీ' అంశంపై ప్రసంగించారు. కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య పి.మల్లికార్జున రావు, బిఓఎస్ చైర్‌పర్సన్ ఆచార్య కె.రమాసుధ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఇస్రో శాస్త్రవేత్త మూర్తిని సత్కరించారు. కార్యక్రమంలో విభాగ ఆచార్యులు, పరిశోధకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన

గాజువాక, (విశాఖ సమాచారమ్): కంటి విషయంలో అలసత్వం ఉండకూడదని,ఎటువంటి సమస్య తలెత్తినా సంబంధిత వైద్యున్ని సంప్రదించి తగు సలహాలు తీసుకోవాలని 65 వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు అన్నారు.వార్డులోని వికాస్ నగర్ రాజీవ్ ఇండోర్ స్టేడియం ఆవరణలో గురువారం బెస్ట్ విజన్ కంటి ఆస్పత్రి సౌజన్యంతో మెగా నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు.శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వేంద్రియాలలో నేత్రాలనేవి చాలా సున్నితమైనవని అటువంటి నేత్రాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.చిన్నారులు,40 ఏళ్ళు పైబడిన వారంతా ఎప్పటికప్పుడు కంటి పరీక్షలు చేయించుకొని వైద్యుల సలహాలు తీసుకోవాలన్నారు.ఆస్పత్రి వైద్యాధికారిణి డాక్టర్ పావని రోగులను పరీక్షించి మందులు అందజేశారు. కార్యక్రమంలో మేనేజర్ అభి,వర్క్ పార్వతి, సాయి, పవన్, భవాని, ఆకుల దుర్గ, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రపాలెంలో పట్టభద్రుల ఓట్ల నమోదు

పాడేరు, (విశాఖ సమాచారమ్): అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలంలో రత్నంపేట, వై ఎస్ పకాలు, రాజేంద్రపాలెం, నిమ్మల పాలెం, రెవళ్ల, తుమ్మల బంధ, పైడిపసుకులు,మంచ, కించమనపాలెం. గ్రామలలో దరిశించి పట్టభద్రులును గుర్తించి నమోదు పత్రలు ఇచ్చి నమోదు చేసుకోమని సూచిడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చ అధ్యక్షులు మరియు కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు కురుసా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ 2019కి ముందు డిగ్రీ పొందిన పట్టభద్రులుకు రాజ్యాంగ బాధగా కలిపించిన ఓట్లు నమోదు చేసుకుని వినోగించుకోవాని చెప్పడం జరిగింది. అక్టోబర్ -02 నుండి మొదలై నవంబర్ -07 వరకు నమోదు చేసుకోమని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చ కోశాధికారి బి వి భారతి ఓ బి సి మోర్చ జిల్లా అధ్యక్షులు కె సుబ్రహ్మణ్యం గారు గిరిజన మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు రిమాల చంద్రారావు గిరిజన మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు ఎన్రోల్మెంట్ ఇంఛార్జి అరిమెల రాజు ,మండల నాయకులు గాలి దేవుడు, శేరబయ్య, లింగేటి గణేష్, మత్సాల మంగతల్లి దాసరి ప్రసాద్ ,సతీష్ నగభూసాను పాల్గొన్నారు.

పేదలకు ఆసరాగా అప్పలస్వామి నాయుడు మాస్టర్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పేద ప్రజలకు ఆసరాగా నిలబడాలనే ఒక లక్ష్యంతో 108 మంది పేదలకు నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం బెల్లం నువ్వులు నూనె తదితర దినుసులను ఎంఎల్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ విల్లూరి అప్పలస్వామి నాయుడు మాస్టారు దంపతులు పేదలకు అందజేశారు. ఆసర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను అప్పలస్వామి నాయుడు మాస్టారు నిర్వహిస్తూ వస్తున్నారు. చలికాలంలో 150 మంది పేదలకు దుప్పట్లు, వేసవికాలంలో మహిళలకు నేత చీరలు పంపిణీ చేస్తున్నట్టు ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఈ సంఖ్యను 200 వరకు పెంచి పేదలకు అందజేయాలనే దృక్పథంతో ఉన్నట్టు తెలిపారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ఉద్యోగ నిరమణ చేసిన అనంతరం ప్రజా సంక్షేమంపై ఆయన దృష్టి సారించారు. ప్రతి ఒక్కరూ తోటి వారిని బాధించకుండా ఉండాలని ఏలైతే కాసింత సాయి పడాలని ప్రతి ఒక్కరికీ అయిన ఉద్బోధిస్తుంటారు. వెట్రను టెన్నిస్ క్రీడాకారునుగా బెంగళూరు తదితర అనేక ప్రాంతాల్లో పోటీలలో బహుమతులు గెలుపొందిన మాస్టారు ఎప్పటికీ కూడా ప్రతినిత్యం టెన్నిస్ ఆడుతుండతమే కాక యువతను క్రీడలు పట్ల ప్రోత్సహిస్తూ ఉంటారు.

రాష్ట్రంలో డిసెంబర్ నాటికి 1.50 లక్షలు టిడ్కో గృహాలు ప్రారంభం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో డిసెంబర్ నాటికి 1.50 లక్షలు గృహాలు గృహ ప్రవేశాలు జరుగుతున్నాయని ఏ.పి.టిడ్కోచైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ అన్నారు. గురువారం పర్యటనలో భాగముగాగుడివాడ లో టిడ్కో గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 21 వ తారీఖు నాటికి లక్షా యాభై వేలు టిడ్కో గృహాలను లబ్ధిదారులు కు అందించాలని ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చెయ్యాలనే దిశగా గుడివాడ పరిధిలో ఏ.పి.టిడ్కో గృహ సముదాయాలలో జరుగుతున్న నిర్మాణ పనులను టిడ్కో ఇంజనీరింగ్ అధికారులు మరియు కాంట్రాక్టింగ్ ఏజెన్సీ వారితో రాష్ట్రము లో అతిపెద్ద లే అవుట్ లో ఒకటైన టిడ్కో హౌసింగ్ పరిశీలిన. గుడివాడ శాసనసభ్యులు కొడలి నాని గారి తో అధికారులు తో కలిసి టీడీసీఓ గృహాల పురోగతి మీద సమీక్షించడం జరిగింది . ప్రభుత్వము యొక్క ఉద్దేశాన్ని వివరించారు. గుడివాడ లో నిర్మితం అవుతున్న తొమ్మిది వేలు గృహాలను డిసెంబర్ లోగ పూర్తి చేసి అందించుటకు అధికారులు కు దిశ నిర్దేశించడం జరిగింది . నిన్నటి ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆలోచనలు అధికారులకు శాసనసభ్యులకు వివరించడమైనది. నియోజకవర్గంలో అభివృద్ధికి సహకరిస్తున్నందుకు సత్కరించడమైనది

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రం మొత్తము మీద అక్టోబర్, డిసెంబర్ నెలాఖరు 2022 నాటికి వివిధ కార్పొరేషన్లు, మునిసిపాలిటీ లలో సుమారుగా 1.50 లక్షల టిడ్కో గృహ ప్రవేశాలకు సంబంధించి చేయబోతున్నటువంటి ముందస్తు కార్యాచరణను గురుంచి కాంట్రాక్టింగ్ ఏజెన్సీ వారితో చర్చించడం జరిగింది. ఫ్రైమ్రెన్ కీ డిసెంబర్ నెలాఖరునాటికి గుడివాడ లో 8912 గృహాలను లబ్ధిదారులకు ప్రారంభోత్సవమునకు అందించే దిశగా నిర్మాణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు తగు కార్యాచరణ చేస్తున్నామని ఇంజనీరింగ్ అధికారులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుడివాడలో నిర్మాణం జరుగుతున్నటువంటి ఇళ్లకు సంబంధించి (హౌసింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్) యొక్క పనుల పురోగతిని సంభందిత ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టింగ్ ఏజెన్సీ సిబ్బందితో కలిసి పర్యటించి తదుపరి వారితో సంయుక్తంగా చర్చించడంతో పాటుగా ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణీతకాలవ్యవధిలోపల ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేసి చేయవలసిన హౌసింగ్ మురుగు నీటి శుద్ధి (ఎస్ టి పి) ఇన్ఫ్రాస్ట్రక్చర్ (రోడ్లు మంచినీటి డ్రైనేజి ఎలక్ట్రికల్) అన్ని పనులు పూర్తి చేసి అన్ని సదుపాయాలతో ఇళ్లను లబ్ధిదారులుకు అందించాలని అధికారులుకు ఏజెన్సీ సిబ్బందికి ఆదేశించడమైనది.పర్యావరణం పరిరక్షణలో భాగముగా బయో ఫెన్సింగ్ విధానములో టిడ్కోగృహ సముదాయలలో మొక్కలు నాటే కార్యక్రమములో పాల్గొన్నారు, తదుపరి సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులను పరిశీలించారు.విధముగా లబ్ధిదారులకు రుణాల మంజూరు కల్పించే విషయములో యూ.సి.డి డిపార్ట్మెంట్ అధికారులు, టిడ్కో అధికారులు కలిసి సమన్వయముతో పనిచేయాలని సూచించారు.తెలిపిన ఈ కార్యక్రమంలో టిడ్కో సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇంఛార్జి చిన్నోడు,డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ సుధాకర్ , మునిసిపల్ కమిషనర్ సి.ఎల్.టి.సి, కాంట్రాక్టింగ్ ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

ఏయూను సందర్శించిన సంయుక్త కార్యదర్శి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ మాజీ సైనికోద్యోగుల సంక్షేమ విభాగం సంయుక్త కార్యదర్శి డాక్టర్ పూడి హరి ప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఏయూ పీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో సమావేశమయ్యారు. సైనికోద్యోగులకు, మాజీ సైనికోద్యోగులకు ఏయూ అందిస్తున్న కోర్సులు, సర్టిఫికేట్‌లు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తున్నాయన్నారు. మరికొన్ని విభాగాలలో కోర్సుల నిర్వహణపై ప్రతిపాదనను ఏయూకు అందించారు. త్వరలో ఢిల్లీ పర్యటనకు రావాలని ఏయూ పీసీ ప్రసాద రెడ్డిని ఆహ్వానించారు. కార్యక్రమంలో ఏయూ-రక్షణ రంగాల కోర్సుల సమన్వయకర్త ఉజ్జల్ కుమార్ ఘటక్ తదితరులు పాల్గొన్నారు.

జనహిత మ్యాట్రిమొనీ

తెలుగు బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక

విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం

9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003

వేదిక : ప్రహ్లాదపురం, ఆర్టీసీ డిపో ఎదురుగా సింహాచలం రోడ్డు, విశాఖపట్నం

తేది : 6-11-2022, (ఆదివారం)

సమయం : ఉదయం గం. 11.00 ల నుండి మధ్యాహ్నం గం. 3.00 వరకు.

శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు, హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ నగరాలలో పనిచేస్తున్న సుమారు 400 మంది వధూవరుల వివరములతో...

రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు :

9393949345, 8074541283

98492 76884 (వంగూరి గణేష్ : విశాఖపట్నం)

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.